



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 50 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 13 నవంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




# ప్రతి పేదవాడికీ.. సొంతిల్లు

- వచ్చే ఉగాదికి 5.90 లక్షల గృహప్రవేశాలు: ముఖ్యమంత్రి
- ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహిస్తా.. పెద్దలు, పిల్లలకు ఉమ్మడిగా ఇల్లు
- బీసీ, ఎస్సీ, ఎస్టీలకులాగే.. ముస్లింలకూ అదనంగా 50 వేలు
- ఇళ్ల పథకాన్ని నిర్వీర్యం చేసింది.. గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరి చేసింది
- 4.73 లక్షల ఇళ్లను రద్దు చేసింది.. 2.73 లక్షల మందికి రూ.900 కోట్లు చెల్లించలేదు
- ఇప్పుడు నిధుల సమస్య ఉన్నా మేం 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తిచేశాం
- ఇవాళ గృహప్రవేశాలూ చేశాం ప్రతి ఇంట్లోనూ ఓ పారిశ్రామికవేత్త రావాలి: సీఎం చంద్రబాబు
- అన్నమయ్య జిల్లా చిన్నమండెంలో ప్రజావేదిక సభ

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

'ఇల్లంటే నాలుగు గోడలు మాత్రమే కాదు.. గౌరవం, సంతోషం, భవిష్యత్‌కు భద్రత, ఓ చిరునామా.. అందుకే.. 2029 నాటికి రాష్ట్రంలో పేదలందరికీ సొంతిళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వచ్చే ఉగాది నాటికి రాష్ట్రంలో 5.90 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు నిర్వహిస్తామన్నారు. అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లెలో బుధవారం జరిగిన ప్రజావేదిక సభ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఇళ్ల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది కూటమి అధికారంలోకి వచ్చాక.. నిధుల లేమి ఇబ్బంది పెడుతున్నా రాష్ట్రవ్యాప్తంగా 3,00,192 ఇళ్లు పూర్తి చేశామన్నారు. పీఎం ఆవాస్ యోజన-లబ్ధిదారుల నేతృత్వంలో 2,28,034, పీఎంఏవై-గ్రామీణ పథకం ద్వారా 65,292, పీఎంఏవై-జన్ మన్ పథకం కింద మరో 6,866 ఇళ్లకు బుధవారం గృహప్రవేశాలు జరిగాయని తెలిపారు. పట్టణాల్లో గృహ నిర్మాణాలకు కేంద్రం రూ.2.5 లక్షలు, గ్రామీణ ప్రాం తాల్లో రూ.2 లక్షలు ఇస్తోందని, దానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, ఆదివాసీ గిరిజనులకు రూ.లక్ష అందజేస్తున్నామని చెప్పారు. ఇక నుంచి ముస్లిం మైనారిటీలకు కూడా అదనంగా రూ.50 వే లు - మిగతా5లో



# ముమ్మాటికీ ఉగ్ర దాడే

- ఢిల్లీ పేలుడు ఘటనను తీవ్రంగా ఖండించిన కేంద్ర మంత్రివర్గం
- పౌరుల మృతిపై విచారం వ్యక్తం చేస్తూ తీర్మానం ఆమోదం
- ప్రధాని మోదీ నేతృత్వంలో సమావేశమైన కేబినెట్
- విచారణ వేగవంతం చేయాలని దర్యాప్తు సంస్థలకు ఆదేశం
- పరిస్థితిని ఉన్నత స్థాయిలో సమీక్షిస్తున్నట్లు వెల్లడి
- ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- దేశ ప్రజల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు ఉద్ఘాటన

7

## ముంబై దాడుల తరహాలో పేలుళ్లకు కుట్ర..

- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ
- ఆపరేషన్ సిందూర్ దెబ్బతో టర్కీ కేంద్రంగా జైషే మహ్మద్ సంస్థ కార్యకలాపాలు
- ఫరీదాబాద్ ఉగ్రవాదులకు అక్కణ్నుంచే ఆదేశాలు.. భారత్‌లో ఒకేసారి 200 బాంబు పేలుళ్లకు కుట్ర

7



## నిర్మల సంతకం ఫోర్జరీ చేసి 99 లక్షలు చోరీ!



- సైబర్ నేరగాళ్లు మరీ బరి తెగిస్తున్నారు
- ఏకంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఓ వృద్ధమహిళ నుంచి.....
- ఎల్ఐసీలో పని చేసి పదవీ విరమణ పొందిన 62 ఏళ్ల వయసున్న ఓ మహిళకు అక్టోబరు నెల చివరి వారంలో ఓ అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్
- పుణెలో సైబర్ నేరగాళ్ల దోపిడీ

7

## తీర్పుల జాప్యంపై కొరడా



- 6 నెలలు దాటి రిజర్వ్‌లో ఉన్న కేసుల వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టాల్సిందే: సుప్రీంకోర్టు
- పారదర్శకత, జవాబుదారీతనం కోసమే ఈ చర్యలు
- అన్ని హైకోర్టులకు సర్వోన్నత న్యాయస్థానం సూచన



## ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనం

- నిరసన ర్యాలీల సక్సెస్‌పై వైఎస్ జగన్ హర్షం
- 'వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నిరసనలు
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై చంద్రబాబు తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి
- మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అయింది.

5

# సకాలంలో పనులు పూర్తి చేయాలి

- జల్‌జీవన్ మిషన్‌పై పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు
- శాఖల సమన్వయం ముఖ్యం.. గోదారి జిల్లాల్లో పురోగతి
- మిగిలిన జిల్లాల్లోనూ వేగం పుంజుకోవాలి
- గత ప్రభుత్వం కొళాయి పెట్టి కనెక్షన్ మరచింది
- అధికారులంతా నిబద్ధతతో పనిచేయాలి: పవన్
- ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఉపముఖ్యమంత్రి సమీక్ష



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

జల్‌జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో పనులను నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జల్‌జీవన్ మిషన్ పనుల పురోగతిపై బుధవారం గ్రామీణ నీటి సరఫరాల శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రతి రోజు పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం, అడ్డంకులుంటే జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో పరిష్కరించేలా పర్యవేక్షణ బృందాలు పనిచేయాలన్నారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించాలన్న - మిగతా5లో

# దేశ, విదేశీ పెట్టుబడిదారులతో విశాఖ కిటకిట

- రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం.. నాలుగు రోజుల పాటు విశాఖలోనే సీఎం చంద్రబాబు మకాం
- 14, 15 తేదీల్లో సీఐఐ ఆధ్వర్యంలో సదస్సు.. పెట్టుబడిదారులతో భేటీ కానున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు
- సదస్సును ప్రారంభించనున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ 'సి.ఐ.ఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025' కోసం విశాఖ సన్నద్ధం అయ్యింది. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖపట్నంను భారత తూర్పు తీరంలో గ్లోబల్ ట్రేడ్ గేట్‌వే గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ -ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ - మిగతా5లో

## ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనం



**తాడేపల్లి**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై సీఎం చంద్రబాబు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. చంద్రబాబు సర్కారు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, కక్షపూరిత వైఖరి, ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ 'వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నిరసనలు చేపట్టింది. నిరసన ర్యాలీల సక్సెస్‌పై వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. "మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై చంద్రబాబు తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అయింది. 175 నియోజకవర్గాలలోనూ భారీగా నిరసన ర్యాలీలు జరిగాయి. ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనం. ప్రజారోగ్యం, వైద్య విద్య విషయంలో ఇతర పార్టీల ప్రతినిధులు కూడా కలిసి రావటం సంతోషకరం. ప్రజల సంక్షేమమే ముఖ్యం అని వీరంతా అనుకోవటం మంచి పరిణామం. పోలీసులు ఈ ర్యాలీలను అడ్డుకునే ప్రయత్నం చేసినా ఎవరూ వెనక్కు తగ్గలేదు. కేసుల భయం కూడా లేకుండా ఎంతో ధైర్యంగా అందరూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ..ప్రజల గొంతును బలవంతంగా అణచివేయలేరని వీరంతా నిరూపించారు. చంద్రబాబూ.. ఈ బలమైన ప్రజాభిప్రాయాన్ని గౌరవించండి. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనే మీ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోండి. ఇవ్వాల్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నా కృతజ్ఞతలు'అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## సకాలంలో పనులు పూర్తి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి కలల సాకారానికి, సీఎం చంద్రబాబు నాయకత్వంలో అధికారులంతా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు స్వచ్ఛమైన, శుద్ధ జలాలను అందించేందుకు కంకణబద్ధులై పనిచేయాలన్నారు. అదే సమయంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ఇప్పటికే ఐదు జిల్లాల్లో ఇంటింటికీ తాగునీరు అందించే లక్ష్యంతో మెగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. వాటికి అవసరమైన నిధుల సమీకరణ, పనుల వేగవంతానికి ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. పల్లెపల్లెకు శుద్ధ జలాలు అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో రూ.1290 కోట్లతో మొదలు పెట్టిన ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం పశ్చిమ ప్రాంతంలో 21 లక్షల మందికిపైగా తాగునీరు అందించవచ్చన్నారు. ఫ్లోరైడ్ ప్రభావిత ఆ ప్రాంతానికి ఈ ప్రాజెక్టు సంజీవని వంటిదని వ్యాఖ్యానించారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పనులు ముందంజలో ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో రూ.1650 కోట్ల అంచనా వ్యయంతో రెండు నీటి ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు, 36 నీటి సంపులు, 24 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణంలో ఉన్నాయి. 1.50 లక్షలకు పైగా ఇళ్లకు కొళాయిల కనెక్షన్ల ఇస్తామన్నారు. పశ్చిమగోదావరిలోనూ పనులు సంతృప్తికరంగానే సాగుతున్నాయన్నారు. మిగిలిన జిల్లాల్లో కొంత వేగం పుంజుకోవాల్సి ఉందన్నారు. జల్‌జీవన్ మిషన్ పనులకు మన ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. చిన్న సమస్యల కారణంగా పనులకు ఆటంకాలు ఉంటే సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా కలెక్టర్లు వాటిని తొలగించే దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. కలెక్టర్ల నేతృత్వంలో ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రోడ్లు భవనాలు, అటవీ, రెవెన్యూ తదితర శాఖల నుంచి అధికారులను ఇందులో సభ్యులుగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు ప్రతి వారం పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహించి వేగవంతానికి చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని నిర్దేశించారు. గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పనులను పూర్తిగా అటకెక్కించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.27 వేల కోట్లు కేటాయిస్తే, రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన వాటా కేటాయింపులు జరగలేదని, దీంతో ఒక వంతు పనులు కూడా పూర్తి చేయాలేకపోయారని తెలిపారు. రూ.4 వేల కోట్ల పనులు పూర్తి చేశామని లెక్కలు చూపారని, అక్కడక్కడ ఇళ్లకు కొళాయిలు పెట్టారే గానీ, కనెక్షన్లు ఇవ్వలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం నిధుల కొరత లేకుండా ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులు 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

**దేశ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత**

'నిఘా, భద్రతా దళాల్లోని సిబ్బందికి నా హృదయపూర్వక వందనాలు' అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వారు నిజమైన వీరులని బుధవారం 'ఎక్స్'లో కొనియాడారు. 'వారు దేశ భక్తులు. పగలు, రాత్రి నిశ్శబ్దంగా ఎటువంటి గుర్తింపు కోరుకోకుండా మన దేశానికి సేవ చేస్తున్నారు. అదే మన పౌరులు కూడా ఊహించలేని సామూహిక ప్రాణనష్టాలను నివారిస్తోంది. మన దేశ భద్రత, శాంతిని కాపాడుతోంది. ఉగ్రవాదానికి మూలాలు, సంబంధాలు దేశవ్యాప్తంగా వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. జాతీయ భద్రత అనేది కేంద్ర ప్రభుత్వ పని మాత్రమే కాదు. ఈ విధి ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రతి ప్రభుత్వ శాఖకు, ప్రతి స్థానిక సంస్థకు, గ్రామ పంచాయతీకి ఉంది. ప్రతి రాజకీయ పార్టీ దేశ భద్రతపై ప్రత్యేక అజెండా కలిగి ఉండటం అత్యవసరమైంది. దీనికే తొలి ప్రాధాన్యం ఉండాలి. ప్రజలుగా మనం కళ్లు మూసుకుంటున్నాం. బుజ్జగింపు రాజకీయాలు, జాతీయ సార్వభౌమాధికారంపై భాషా, ప్రాంతీయ గర్వాన్ని ప్రేరేపించడం వల్ల కలిగే ముప్పులు కేవలం రాజకీయ సాధనాలు కావు, అవి మన ప్రజాస్వామ్య పునాదిని బలహీనపరిచేందుకు లోతుగా పాతుకుపోయిన కుట్రలు. పౌరులు, ముఖ్యంగా యువత ప్రేక్షకులుగా మారకూడదు' అని పేర్కొన్నారు.

# దేశ, విదేశీ పెట్టుబడిదారులతో విశాఖ కిటకిట

-మొదటిపేజీ తరువాయి

భారత్–2047' థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతో పాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయి. బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వివిధ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి వారికి వివరించనున్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 12న విశాఖలో భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణితో సమావేశం అవుతారు. 13న విశాఖలోని నొవటెల్‌లో 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ %–% ఇండియా %–% యూరప్ కోపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్' అంశంపై జరిగే ఇండియా%–%యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్, సస్టెనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ముఖ్య భేటీలు ఉన్నాయి. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్, రెన్యూ పవర్, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, మురుగప్ప గ్రూప్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఇంజినీర్స్ ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చిస్తారు. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 'స్పెషల్ మీటింగ్ ఆఫ్ సీఐఐ నేషనల్ కౌన్సిల్'కు హాజరవుతారు. 14న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు. ఏపీ పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిధులు దీనికి హాజరు కానున్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్' సెషన్ జరగనుంది.



మధ్యాహ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫిషియల్ ఇంటిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం చేసుకోనుంది. సాయంత్రం రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే 'రీఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం పాల్గొంటారు. సంజీవ్ గోయింకా గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమై అనంతరం విశాఖలో లులూ నిర్మించే నూతన మాల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు, ఆహ్వానితుల గౌరవార్థం ఇచ్చే గాలా డిన్నర్‌లో పాల్గొంటారు. 15న ఉదయం బ్లూమ్‌బెర్గ్ మీడియా ఇంటరాక్షన్‌లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే... బహ్రెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రంటయిర్ టెక్నాలజీస్'ను ప్రారంభిస్తారు. అనంతరం గూగుల్ సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఎవోయూల మార్పిడి కార్యక్రమం నిర్వహించనున్నారు. సదస్సు చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహిస్తారు. భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## ప్రతి పేదవాడికీ.. సొంతిల్లు

-మొదటిపేజీ తరువాయి

ఇస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు కొలు సు పార్థసారథి, బీసీ జనార్దన్‌రెడ్డి, మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్ తదితరులు పాల్గొన్నారు. సీఎం ఇంకా ఏం చెప్పారంటే..

**భ్రష్టు పట్టించారు**

గృహ నిర్మాణ రంగాన్ని గత ప్రభుత్వం కుక్కలు చింపిన విస్తరిలా చేసి భ్రష్టు పట్టించింది. ఇచ్చిన ఇళ్లను కూడా పట్టణ ప్రాంతాల్లో ఒక సెంటు, గ్రామీ ణ ప్రాంతాల్లో 1.5 సెంట్లతో అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లను మంజూరు చేసింది. అవి కూడా ఊరికి దూరంగా ఎక్కడో కొండలు, గుట్టల్లో ఇచ్చారు. అక్కడ చదును పేరుతో వైసీపీ నాయకులు కోట్లు దోచుకున్నారు. కాలనీల్లో రోడ్లు, నీరు వంటి సౌకర్యాలు కూడా కల్పించలేదు. 4.73 లక్షల ఇళ్లను రద్దు చేయడమే కాకుండా 2.73 లక్షల మందికి రూ.900 కోట్ల మేర డబ్బులు చెల్లించలేదు. ఆ రూ.900 కోట్లను చెల్లించే బాధ్యత కూడా కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

**జలజీవన్ మిషన్‌తో ఇంటింటికీ కుళాయి**

గత ప్రభుత్వం తాగునీటి పథకాలనూ నాశనం చేసింది. కేంద్ర జల్ జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించాలని నిర్ణయించాం. జగన్ పులివెందులకు కూడా నీళ్లు ఇవ్వలేదు.. మేమిస్తాం.

నాడు పెట్టుబడుల మాటేలేదు

వైసీపీ ఐదేళ్ల పాలనలో ఉద్యోగం, పెట్టుబడులు అనే మాటే వినపడలేదు. పారిశ్రామికవేత్తలు పారిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల్లో మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేశాం. రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం.

**అనుసంధానంతో కరువుకు చెక్**

నదుల అనుసంధానం నాజీవిత ఆశయం. సాగునీటి ప్రాజెక్టులను నేనెన్నడూ నిర్లక్ష్యం చేయలేదు. కరువు రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో తాగు, సాగునీటి కొరతలేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అన్నమయ్య జిల్లాలో వెలిగల్లు ప్రాజెక్టు నిండింది. వచ్చే ఏడాదికి శ్రీనివాసపురం రిజర్వాయర్‌ను పూర్తిచేస్తాం.

లబ్ధిదారులకు నూతన వస్త్రాలు

చిన్నమండెం మండలం దేవగుడిపల్లెలో పేదల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ముందుగా లబ్ధిదారు హేమలత కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేశారు. అనంతరం పూజలో పాల్గొన్నారు. హేమలత, ఆమె భర్త ఈశ్వర్‌కు ముఖ్యమంత్రి కొత్త వస్త్రాలు బహూకరించారు. మరో లబ్ధిదారు ముంతాజ్‌బేగం గృహానికి వెళ్లి.. ఆమె గృహంలో నమాజ్‌లో పాల్గొన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు కూడా కొత్త వస్త్రాలు అందించారు. ఆ కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లిన ఆమె భర్త మహమ్మద్ షరీప్ వీడియో కాల్‌లో సీఎంతో మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో రాయచోటి నియోజకవర్గంలోని అల్తాఫబేగం, యలమందు స్వప్న, షేక్ మొహసీన్, అమావాస్యదేవి, ఉయ్యాల అంజనమ్మ అనే మహిళలకు కూడా ఇళ్ల తాళాలను అందజేశారు.

## కూటమి ప్రభుత్వం పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తోంది

**- నియోజకవర్గ యువ నాయకుడు మండలి వెంకట్రామ్**



**అవనిగడ్డ మహానగర్**

కూటమి ప్రభుత్వం పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తోందని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు లక్షల పక్కా ఇళ్ల గృహ ప్రవేశాల వేడుక నియోజకవర్గ స్థాయి కార్యక్రమం అవనిగడ్డ మండలం పులిగడ్డలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెన్ను గణేష్ బాబు ఇంటిని వెంకట్రామ్, అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వెంకట్రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గణేష్ బాబు సొంత ఇంటి కల నెరవేరడంతో పాటు, వారి ఇంటిలో ఒకరికి కూటమి ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టు రావటంతో వారి కుటుంబ స్థితిగతులు పూర్తిగా మారిపోయాయన్నారు. ఇలా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో మూడు లక్షల మంది సొంత ఇంటి కల నెరవేర్చిందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో 1,236 పక్కా గృహాలు, అవనిగడ్డ మండలంలో 134 పక్కా గృహాల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మరిన్ని పక్కా గృహాలు నిర్మించేందుకు కూటమి ప్రభుత్వ మార్గదర్శకాలకు గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇప్పటికే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మరియాదేవి, వైస్ ఎంపీపీ రేపల్లె పిచ్చేశ్వరరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈలు తాడేపల్లి కార్తికేయ, ఆది ధర్మేశ్వరరావు, జి.సురేంద్ర, పంచాయతీ ఈవో అనిత, కూటమి నాయకులు చెన్ను బాబూరావు, చెన్ను శివాజీ, మండలి శేషు, మండలి సుధీర్, మండలి రామకోటి, గుంటూరు వినయ్, నాగిడి రాంబాబు, రాంబాబు పాల్గొన్నారు.

## దత్తాత్రేయకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆహ్వానం



**అవనిగడ్డ, మహానగర్**

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కలిశారు. బుధవారం హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి ఈ నెల 19వ తేదీ అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జరిగే 48వ దివిసీమ ఉప్పెన స్మారక సభకు ఆహ్వానించారు. ఉప్పెన ప్రభావిత గ్రామాలకు ఆనాడు దత్తాత్రేయ చేసిన సహాయం అపూర్వమన్నారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా సత్కరించారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ





**గన్నవరం, మహానగర్**

కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ ర్యాలీలో విజయవాడ రూరల్, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ గన్నవరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై, ఉత్సాహంగా నినాదాలతో ఎమ్మార్వో కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం, డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్వో ఈ వినతిపత్రాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. అనంతరం ఎంపీపీ అనగాని రవి మాట్లాడుతూ.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద ప్రజలకు వైద్యం అందుబాటులో లేకుండా చేస్తున్నారని, అన్నారు. ప్రతి ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుబంధంగా ప్రజలకు సేవలందించే ప్రభుత్వ ఆసుపత్రి ఉంటుందని, ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు డాక్టర్ అవ్వడం దాదాపు అసాధ్యమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం, 13 నవంబర్ 2025

3

www.viswamvoice.com




## నేరాల నియంత్రణకే
# కార్డెన్ సెర్చ్

### రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్ ఆధ్వర్యంలో బలగాల వెతుకులాట...
### 76 మంది పోలీసులు 13 బృందాలుగా విడిపోయి ఆపరేషన్...
### టిడ్కో అపార్ట్మెంట్లలో అసాంఘిక కార్యాలపై ముందే 'విశ్వం వాయిస్' ప్రత్యేక కథనం...
### పలు సూచనలు చేసిన డిఎస్పీ రఘువీర్...

మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ : దేశ రాజధాని ఢిల్లీలో ఉగ్రదాడి, పేలుళ్ల నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాలతో రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున 76 మంది పోలీసు సిబ్బంది,13 బృందాలుగా విడిపోయి మండపేట టిడ్కో అపార్ట్మెంట్ల వద్ద కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. నేరాల నియంత్రణ కు కార్డెన్ సెర్చ్ జరుపుతున్నామని, దీని ద్వారా అసాంఘిక కార్యక్రమాలను నిర్వహించే వ్యక్తులు, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను గుర్తించవచ్చని డిఎస్పి రఘువీర్ పేర్కొన్నారు. మండపేట పట్టణంలో టిడ్కో అపార్ట్మెంట్ల వద్ద తెల్లవారుజాము 5 గంటల నుండి ఉదయం 8:30 గంటల వరకు సుమారు మూడున్నర గంటలపాటు సాగిన ఈ ఆపరేషన్ ను డిఎస్పి రఘువీర్ పర్యవేక్షణలో మండపేట పట్టణ సీఐ డి.సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్‌లో రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల పోలీస్ సిబ్బంది సీఐలు డి.సురేష్ బాబు, పి.దొరరాజు, నారాయణాలు, ఎస్సైలు బి.రాము, సురేష్, వి.కిషోర్, హరీష్ కుమార్, జానీబాషాలు పలు బృందాలుగా ఏర్పడి కార్డన్ సెర్చ్‌ను నిర్వహించారు. ప్రతీ ఇంటికీ వెళ్లి వాహనాలను రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీస్పీ రఘువీర్ విలేకరులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఇటువంటి కార్డెన్ సెర్చ్ లు నిర్వహిస్తామన్నారు. మండపేట టిడ్కో ప్లాట్లలో నిర్వహించిన ఈ తనిఖీల్లో సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నట్టు తెలిపారు. టౌన్ సీఐ డీ.సురేష్ ఆధ్వర్యంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగించామని పేర్కొన్నారు. అక్రమ మద్యం, గంజాయి, చోరీ వాహనాలు, నగదు బంగారం వంటి ఇతర చోరీ వస్తువులు ఏమైనా ఉంటే వాటిని పట్టుకోవడం జరుగుతుం దన్నారు. అదేవిధంగా కాలనీలో అసాంఘిక కార్యకలాపాలకు ప్లాట్లను వినియోగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనుమానిత వ్యక్తుల ను విచారించడం జరిగిందన్నారు. కాలనీలోని ప్రతి ప్లాటులోకి వెళ్లి స్థానికులను వివరాలతో పాటు ఇళ్లల్లో అద్దెకు ఉంటున్న వారి వివరాలను కూడా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్లాట్లను అద్దెకిచ్చేటప్పుడు వారి పూర్తి వివరాలు ఇంటి యజమాని దగ్గర తప్పనిసరిగా ఉండాలన్నారు. లేదంటే ఏదైనా అసాంఘిక పనులకు ఈ ప్లాట్లను వాడుకున్నట్టు తెలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అద్దెకు ఉంటున్నవారు తప్పుడు పనులకు పాల్పడినట్లయితే వారితో పాటు ఇంటి యజమానిని కూడా బాధ్యులుగా చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మొత్తం 76 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు. 13 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. 1,632 ఇళ్లలో తనిఖీలు చేపట్టామన్నారు.




తెల్లవారుజామున ఉదయం 5 గంటల నుంచి ఉదయం 8:30 వరకు నిర్వహించిన తనిఖీల్లో 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్టు వివరించారు. ఈ వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలిస్తామని, వాహన రికార్డులు సక్రమంగా ఉంటే తిరిగిచేస్తామని, లేదంటే కేసులు నమోదు చేసి అసలు యజమానికి వాహనం అప్పగించడం జరుగుతుందన్నారు. నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కాలనీలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినట్లయితే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు.

### అసాంఘిక కార్యకలాపాల అడ్డాగా టిడ్కో సముదాయం

కాగా మండపేట టిడ్కో అపార్ట్మెంట్లు కేంద్రంగా పలు ప్రాంతాలకు గంజాయి రవాణా జరుగుతుందని, పలువురు ఆరోపిస్తున్నారు. ఈ రవాణాకు దొంగిలించిన వాహనాలను వినియోగిస్తూ, గంజాయి విక్రయించే వారికి నగదుకు బదులుగా దొంగిలించిన వాహనాలను వారికి అప్పగిస్తున్నట్లు కొందరు చర్చించుకుంటున్నారు. దానికి ఈరోజు అనధికారికంగా గుర్తించిన కొన్ని వాహనాలు సాక్ష్యమైని చెప్పుకోవచ్చు. టిడ్కో అపార్ట్మెంట్ల లో అసాంఘిక కార్యకలాపాల విషయమై విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో "అసాంఘిక పిశాచాలకు నిలయంగా ప్రభుత్వ ఆశయం" అనే కథనం ద్వారా పాఠకులకు విధితమే.. కాగా నేరాలను అదుపు చేయడంలో పోలీసులు చేపట్టిన చర్యలు ఎంతవరకు ఫలితాన్ని ఇస్తాయో వేచి చూడాలి.

---

### రావులచెరువు అభివృద్ధికి
# అంచనా వేయండి...
### అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ...



మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ : మండపేట రావులపేటలో ఉన్న రావుల చెరువు అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పురపాలక పరిధిలో 19వ వార్డులో గల రావులపేట చెరువును రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు బుధవారం పరిశీలించారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ , మున్సిపల్ కమీషనరు శ్రీ టి.వి. రంగారావు లతో కలిసి సందర్శించారు. రావులపేట చెరువును అభివృద్ధి చేసేందుకు వెంటనే సంబంధిత అంచనాలు తయారు చేయాలని మున్సిపల్ కమీషనరును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జొన్నపల్లి సూర్యారావు, కొవ్వాడ ఆపన్న బాబు, శెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

### అనుమతులు లేని అక్రమ లే-అవుట్లను
# తొలగించిన అధికారులు
### అనుమతులు లేని స్థలాలను కొనుగోలు చేసి, అనుమతులు కోసం చూడొద్దు
### అనుమతులు పొందిన స్థలాలనే పరిశీలించి తీసుకోవాలి : రామచంద్రపురం నగర కమీషనర్



రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ : అనధికారిక, అనుమతులు లేని లేఅవుట్ లను కొనుగోలు చేసి నిర్మాణాలకు అధికారుల వద్ద నుండి అనుమతులు మంజూరు కాక, ఇబ్బంది పడ వద్దని రామచంద్రపురం పట్టణ కమీషనర్ హెచ్చ రించారు. రామచంద్రపురం పురపాలకసంఘ పరిధిలో కాకినాడ రోడ్‌ను ప్రక్కన సర్వే నం.329/పిగా గల ఎకరం భూభాగంపై ఎటువంటి లే-అవుట్ అనుమతులు పొందకుండా, అనధికారికంగా ప్లాట్లుగా విభజించి, రాళ్ళు పాతుచున్నారని తెలియడంతో బుధవారం మధ్యాహ్న సమయంలో పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు స్థలాన్ని పరిశీలించి అనధికారికంగా విభజించిన ప్లాట్ల లో రాళ్ళను, రోడ్డు మార్కింగ్ రాళ్ళను తొలగించారు. లే-అవుట్ కు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవని, స్థలం యజమానికి లే-అవుట్ అనుమతులు తీసుకున్న తరువాత మాత్రమే ప్లాట్లను విభజించి అమ్మకం చేయాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. కొనుగోలు దారులను హెచ్చరిస్తూ అనధికార లే-అవుట్ లో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని, అలాంటి స్థలాల్లో నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయ బడవని వివరించారు.అధికారికంగా ప్రభుత్వం నుండి అనుమతి పొందిన లే-అవుట్ లో మాత్రమే స్థలములు కొనుగోలు చేయాలని ప్రజలను హెచ్చరించారు.


---

### ప్రతిపక్షాలు చేసే
# అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి...
### పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవాలి
### తణుకు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు చుండ్రు ప్రకాష్




మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ : కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలు తిప్పికొడుతూ, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త నడుచుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్, తణుకు నియోజకవర్గ టిడిపి పరిశీలకులు చుండ్రు శ్రీ వర ప్రకాష్ అన్నారు. నియోజకవర్గ కేంద్రం తణుకులో జరిగిన తెలుగుదేశం పార్టీ మండల గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రకాష్ తో పాటు ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్, టిడిపి జోనల్ కోఆర్డినేటర్ మందవరపురవి, పశ్చిమగోదావరి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు రామరాజులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి ఘన విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కష్టపడిన ప్రతి కార్యకర్తను నాయకులను పార్టీ గుర్తు పెట్టుకుంటుందని తెలియజేశారు.

# ఘనంగా లక్షపత్రి పూజ వన సమారాధన



కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ : కార్తీక మాసం పురస్కరించుకుని కొత్తపేట హరిహర దేవాలయ ప్రాంగణంలో ఘనంగా పూజ నిర్వహించారు. అర్చక స్వామి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో లక్ష పత్రి పూజ రుద్రహోమం తదితర కార్యక్రమాలు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు. అనంతరం సలాది రామ్మోహన్రావు చిన్ని గిడుగు రామకృష్ణ తదితరుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. వేలాది మంది భక్తులు ఈ పూజారి కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

---

# టీచర్ల కొరతను భర్తీ చెయ్యండి...
### జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు మొల సతీష్



ఏటపాక, విశ్వం వాయిస్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏటపాక మండలం, లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను అప్పర్ ప్రైమరీ స్కూల్ నుండి మోడల్ ప్రైమరీ స్కూల్ గా మార్చారు ఇక్కడ ఈ మోడల్ ప్రైమరీ స్కూల్లో సుమారు 70 మంది పిల్లలు ఉన్నారు కానీ వారికి విద్యను బోధించుటకు ఇద్దరు టీచర్స్ మాత్రమే ఉన్నారు.ఈ విషయంపై ఈరోజు చింతూరు ఐటిడిఏ పిఓ ఆఫీసులో ఈ విషయం గురించి ఏ.పి.ఓ రామ తులసికి వినతిపత్రం సమర్పించినారు.వారు ఈ విషయంపై స్పందించి జిల్లా డి.ఈ.ఓ ఆఫీస్ కి ఈ విషయంను ఫార్వర్డ్ చేసి వెంటనే టీచర్స్ ను పంపించే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎటపాక మండలం జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు మొల సతీష్ తరిదులు పాల్గొన్నారు.

### సొంతింటి కలను నిజం చేసిన
# ఎన్డీఏ ప్రభుత్వం
### దేవీపట్నం మండలం అంగుళూరు గ్రామంలో నూతన గృహాన్ని ప్రారంభించిన కూటమి నాయకులు మండల అధికారులు



దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ : దేవీపట్నం మండలం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమం దేవీపట్నం మండలం పూడిపల్లి పంచాయతీ అంగుళూరు గ్రామం లో ఘనంగా జరిగింది. అంగుళూరు గ్రామానికి చెందిన వలల రామిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి ఇంటిని గృహప్రవేశం చెయ్యడం జరిగింది అని ఎంపిడిఓ సాల్మన్ రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సొంతింటి నిర్మాణం ప్రతీ ఒక్కరి కల అని ఎన్డిఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3,00,192 పేద కుటుంబాలకు గృహ నిర్మాణం చేసి గృహప్రవేశాలు చెయ్యడం శుభ పరిణామం అని 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, బీజేపీ మండల అధ్యక్షులు కారం రామన్న దొర, తెలుగుదేశం మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, జనసేన మండల అధ్యక్షులు చారపు రాయుడు,హౌసింగ్ ఏఈ వేముదాసి రాజు, వర్క్ ఇన్స్పెక్టర్ బి.వి.రాజు, పంచాయతీ సెక్రటరీ, రెవిన్యూ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విశ్వవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

# ఎడిటర్ వాయిస్

## అందరికీ నాణ్యమైన విద్య అందేనా!

సమాజంలో విద్య ప్రాధాన్యతను, ఆవశ్యకతను గుర్తించిన పేద, మధ్య తరగతి బడుగువర్గాలు తమ పిల్లలను చదువుకోసం పంపేక్రమం వేగవంత మయ్యే సమయానికి దేశవ్యాప్తంగా విద్యారంగంలో ప్రయోగాల క్రమం మొదలైంది. తొంభయ్యవ దశకంలో నూతన ఆర్థిక విధానాలు, సరళీకరణ విధానాలు ఊపందుకోవడంతో ఖండాంతర ఆర్థిక సహాయం, ప్రపంచ బ్యాంకు నిబంధనలతో 'ఆపరేషన్ బ్లాక్‌బోర్డు,' 'అందరికీ చదువు', 'అందరూ చదవాలి–అందరూ ఎదగాలి' లాంటి అందమైన నినాదాలతో ఆకర్షించింది. ఎపెప్, డిపెప్, యస్‌యస్‌ఏ, ఆర్‌యంయస్‌ఏ, లాంటి ప్రాజెక్టులతో పాలక వర్గాలు, ప్రభుత్వ విద్యను ప్రయోగాల పుట్టగా మార్చడమే కాక కేంద్ర బిందువైన ఉపాధ్యాయుడిని నిమిత్తమాత్రుడిని చేశాయి. ఈ పరిస్థితులు కార్పొరేట్ శక్తులకు మంచి అవకాశాన్ని కల్పించినట్లయింది. 'రేపు మీ పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు కావాలంటే మా పాఠశాలల్లో చేర్చండి' అంటూ ఊరిస్తూ మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి దాకా తమ పిల్లలను ప్రయివేటు బాటపట్టే పరిస్థితులు కల్పించారు. ఇక ఉన్నత వర్గాలకోసమైతే మొత్తం పాఠశాల భవనం ప్రాంగణం చలువ పందిళ్లు, ఎయిర్ కండిషన్డ్‌లతో 'స్టార్' 'గ్లోబల్' స్కూళ్లు వెలిసినవి. నేడు హైద్రాబాద్ నగరంలో 5వ తరగతి విద్యార్థికి సంవత్సరానికి 5 లక్షలు, 8వ తరగతి విద్యార్థికి 8.5 లక్షల చొప్పున వార్షిక ఫీజు వసూలు చేసే ప్రయివేటు స్కూళ్లు ఉన్నాయంటే నమ్మశక్యం కాకున్నా, నమ్మి తీరాల్సిందే! ఇక తక్కువ ఆదాయమున్న వర్గాలు సైతం అప్పు సప్పుతోనైనా చదివించుకోగలిగే స్కూళ్లను వెతుక్కోవడంతో ప్రయివేటు పాఠశాలలు లేని మండల కేంద్రాలు, ఓ మోస్తరు పెద్ద గ్రామ పంచాయతీలు వెతికినా దొరకని పరిస్థితిగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో 2014–15లో 24.85 లక్షల విద్యార్థులుండగా, పదేండ్లలో ఆ సంఖ్య పదహారు లక్షలకు తగ్గింది. అదే ప్రయివేటులో 31.17 లక్షల నుండి 36.26 లక్షలకు పెరిగింది. ఇరుకు గదులు, అపార్ట్‌మెంట్‌లలోకి చేరిన పాఠశాలలు, పట్టణాల్లోనైతే గల్లీ గల్లీకో స్కూల్ చందంగా మారింది. ఇదే సందర్భంలో సబ్బండ వర్గాల ఆకాంక్షలతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దకాలంపాటు కె.జి. నుంచి పి.జి. వరకు అందరికీ ఒకేవిధమైన విద్య నూతన ప్రభుత్వ లక్ష్యమంటూ గొప్పగా ఊరించి ఎంతటి నిర్లక్ష్యానికి గురైందో ఇది వరకే చాలాసార్లు చెప్పు కున్నాం. ఆ నిర్లక్ష్యం, పర్యవసానాలకు చికిత్స చేయడమే లక్ష్యంగా ఇచ్చిన హామీలను ప్రజలు విశ్వసించి నూతన ప్రభుత్వానికి అవకాశమిచ్చినారన్నది వాస్తవం. కానీ, నూతన ప్రభుత్వం వచ్చి రెండేండ్లవుతున్నా విద్యారంగం ఉదాసీనత నుండి ఇంకా బయట పడలేదు. సమాజాభివృద్ధికి విద్య మూల స్తంభంలాంటిదని చెపుతూనే అవసరమైన కనీస నిర్మాణాత్మక చర్యల విషయంలో కూడా నిర్లిప్త వైఖరి కొనసాగుతున్నది. విద్యారంగంలో సంస్కరణలకోసం రాష్ట్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్‌లో రిటైర్డ్ ఐఏయస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలో ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయం స్థాయి వరకు నాణ్యమైన విద్య లక్ష్యంగా అవసరమైన సంస్కరణలతో ఒక సమగ్ర విధాన రూపకల్పనకోసం 'తెలంగాణ విద్యా కమిషన్' ఏర్పాటు చేయబడిరది. ఈ కమిషన్ ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు తదితర గ్రూపులతో విస్తృత చర్చల ద్వారా చేసిన అభిప్రాయసేకరణతో ఏప్రిల్ 2025లో ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈలోగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధమైంది. అద్దె భవనాల్లో ఉన్న అన్ని రకాల గురుకులాలకోసం ప్రభుత్వం స్వంత భవనాలను నిర్మించాలనే నిర్ణయం అవశ్యకమైనదైనా, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల విధివిధానాలకు సంబంధించి విద్యాశాఖకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చినట్లు లేదు. 'నూతన జాతీయ విద్యావిధానం-2020' నేపథ్యంలో "తెలంగాణ రైజింగ్-2047" లక్ష్యంగా తెలంగాణ విద్యారంగ నిర్దిష్ట అవసరాలు, ఆకాంక్షలకనుగుణంగా మార్గనిర్దేశానికి, రాష్ట్ర విద్యావిధాన' రూపకల్పనకంటూ ఆగస్టు చివరన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావు చైర్మన్‌గా ఏడుగురు సభ్యులతో మరో కమిటీ నియమించబడింది. దీనికి మళ్లీ వర్కింగ్ కమిటీల పేరుతో రిటైర్డ్ ఉన్నతాధికారులు, విద్యా రంగ ప్రముఖులు, కన్వీనర్లుగా పదకొండు కమిటీలు ఏర్పాటు చేసింది. ఇవన్నీ విద్యావిధాన రూపకల్పన కోసం చేస్తున్న విస్తృత ప్రయత్నాలని పిస్తున్నా క్షేత్ర స్థాయి ఆచరణకు సంబంధించిన ప్రభావవంతమైన చర్యలేవీలేవు. ఉపాధ్యాయ నియామకాలు, బదిలీలు- పదోన్నతులు, పాఠశాలలకు ఉచిత విద్యుత్తు సరఫరా, పారిశుద్య పని సిబ్బంది కేటాయింపులు తప్ప రెండేండ్లలో విద్యారంగంలో మార్పులు శూన్యం. రెండు దశాబ్దాలుగా మండల, డివిజన్ స్థాయి పర్యవేక్షణాధికారుల పోస్టులు, దశాబ్దకాలంగా డిఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీనికి సంబంధించిన పని భారమంతా ఉపాధ్యాయులపైనే అదనంగా పడుతున్నది. మరి ఇది బడుగులు, అట్టడుగు వర్గాలు, బీదల చదువులపట్ల నిర్లక్ష్యం కాదా? ఈ నిర్లక్ష్యాన్నే మనాలి? చెప్పేమాటలు గొప్పగానే అనిపించినా వాస్తవ పరిస్థితులు ఉపాధ్యా యులు, విద్యాభిమా నులను ఆయో మయానికి, ఆందోళనకు గురిచేస్తున్నవి. ఈ సమస్యలకుతోడు బోధనాభ్యసన పరిస్థితులకు సంబంధించి కొత్తగా ఉపాధ్యా య వృత్తిలో చేరడం పట్ల నిరాసక్తత, ఉపాధ్యా యులుగా ఉన్నవారు వృత్తిని వదులుతున్నా రంటూ దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ వృత్తి పట్ల నిస్సహాయత, నిరాసక్తతపై ఈ మధ్య ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో ప్రచురించబడ్డ ఎన్‌సిఈఆర్‌టి పూర్వ డైరెక్టర్ ప్రొ.కృష్ణ కుమార్‌గారి వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితులకు సంబంధించి ప్రమాద ఘంటికలను మోగిస్తున్నది. ముఖ్యంగా వివిధ బోధనా కార్యక్రమాల పేరుతో అమలుచేస్తున్న ఎఫ్ఎల్ఎన్, తొలిమెట్టు, బేస్‌లైన్ పరీక్షలు, కొత్తగా ఫేస్ యల్ రికగ్నిషన్ సర్వీసు (ఎఫ్ఆర్ఎస్)ల ద్వారా హాజరు నమోదు లాంటి వాటి మూలంగా బోధనా సమయం తగ్గిపోతుందనే భావన ఉపాధ్యాయులకు కలుగుతున్నది. దీనికితోడు నిరంతరం మళ్లీ మళ్లీ నివేదికలు పంపడం, ఫారాలు నింపడం, సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లాంటివి బోధన విద్యార్థిపై కేంద్రీకరణకు ఆటంకంగా మారడమే కాక సగటు ఉపాధ్యాయుడికి చికాకు కల్పించేవిగా మారుతున్న క్రమాన్ని మనం చూస్తున్నాం. కృష్ణకుమార్ మాటల్లో "బోధన స్థితిగతుల మూలంగా నిరాశతో తమ ఉద్యోగాన్ని


ఎడిటర్: కె. సునీల్‌కుమార్

# దయతో నిండిన హృదయం శాంతిమయ ప్రపంచానికి మార్గం

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 13న "ప్రపంచ దయ దినోత్సవం"ను జరుపుకుంటారు. ఈ రోజు మానవజాతి మధ్య ప్రేమ, సానుభూతి, కరుణ, పరస్పర గౌరవం వంటి విలువలను గుర్తు చేస్తూ, మానవతా స్ఫూర్తిని మరలా నూరిపోసే పుణ్యదినం. వేగంగా మారుతున్న ప్రపంచంలో మనిషి స్వార్థం, అసహనం, హింస వంటి ప్రవృత్తులకు లోనవుతున్న నేపథ్యంలో, ఈ దయ దినోత్సవం మానవ మనస్సును పునరుద్ధరించే స్మరణ దినంగా నిలుస్తుంది. దయ దినోత్సవ ఆవిర్భావానికి చరిత్రాత్మక నేపథ్యం ఉంది. 1997లో జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన ప్రపంచ మానవతా సంస్థల సమావేశంలో "వరల్డ్ కైండ్నెస్ మూవ్‌మెంట్" అనే అంతర్జాతీయ సంఘం స్థాపించ బడింది. ఈ సంస్థలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, భారతదేశం, సింగపూర్, యుకె, ఫ్రాన్స్ వంటి 30కిపైగా దేశాల సామాజిక సంస్థలు సభ్యులయ్యాయి. 1998లో ఈ సంఘం ప్రతిపాదన మేరకు నవంబర్ 13ను 'వరల్డ్ కైండ్నెస్ డే' గా జరుపు కోవాలని నిర్ణయించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఈ దినాన్ని గుర్తుగా సేవా కార్యక్రమాలు, సాంఘిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దయ అంటే కేవలం సహాయం చేయడం మాత్రమే కాదు. ఇతరుల బాధను మన హృదయంలో అనుభూతి చెందడం, త్యాగానికి సిద్ధపడటం, మాటలతో ధైర్యం చెప్పడం కూడా దయలో భాగమే. చిన్న చిన్న దయా చర్యలు పెద్ద సామాజిక మార్పులకు కారణమవుతాయి. ఉదాహరణకు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, వృద్ధాశ్రమాల్లో సేవ చేయడం, పాఠశాలలలో పేద పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం ఇవన్నీ మనిషి మనసులో దయా విత్తనాలు నాటుతాయి. ప్రపంచ వ్యాప్తంగా జరిపిన సర్వేలు చెబుతున్నాయి దయా చర్యలు ఎక్కువగా ఉన్న సమాజాల్లో నేరాల శాతం తక్కువగా ఉంటుందని. 2023లో "వరల్డ్ హ్యాపినెస్ ఇండెక్స్"లో ఫిన్లాండ్, డెన్మార్క్, ఐస్లాండ్ వంటి దేశాలు ముందంజలో ఉండటానికి కారణం అక్కడ ప్రజల మధ్య పరస్పర దయా భావం అధికంగా ఉండటమేనని నిపుణులు అభిప్రాయ పడ్డారు. మరోవైపు, యుద్ధాలు, ద్వేష రాజకీయాలు, సామాజిక అసమానతలు పెరుగుతున్న దేశాల్లో దయా సంస్కారం క్షీణిస్తున్నదని ఐక్యరాజ్య సమితి 2024లో విడుదల చేసిన "గ్లోబల్ హ్యూమానిటీ రిపోర్ట్"లో స్పష్టం చేసింది. భారతీయ సంస్కృతిలో దయను అత్యున్నతమైన మానవ ధర్మంగా పరిగణించారు. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు దయను మానవతకు మూల సూత్రంగా ప్రతిపాదించాయి. మహా భారతంలో "అహింసా పరమో ధర్మః" అని వాక్యం, దయను సర్వోన్నత ధర్మంగా స్థాపించింది. బౌద్ధ ధర్మం "కరుణ" అనే సిద్ధాంతాన్ని ఆచరణలోకి తెచ్చింది. గౌతమ బుద్ధుడు "సర్వభూతేషు కరుణా" అని బోధించిన మాటలు నేటికీ ప్రామాణ్యాన్ని కోల్పోలేదు. జైనమతం "అనుకంప" అనే భావనను ప్రతిపాదించి, ప్రాణికి హాని చేయరాదని బోధించింది. సాహిత్యకారులు, తత్త్వవేత్తలు కూడా దయను మానవ జీవితానికి మూల స్తంభమని ప్రతిపాదించారు. తులసీదాసు "దయా ధర్మ కా మూల హై" అని చెప్పగా, మన తెలుగు సాహిత్యంలో వేమన, పోతులూరి వీరబ్రహ్మం, త్యాగరాజు కీర్తనల్లోనూ దయా సూత్రాలు ప్రతిధ్వనించాయి. భారత దేశంలో ప్రతి రాష్ట్రంలోనూ ఈ దినోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులలో సానుభూతి, సహానుభూతి విలువలను బోధించేందుకు ప్రత్యేక తరగతులు, చిత్ర ప్రదర్శనలు, సేవా శిబిరాలు జరుగు తున్నాయి. "రాండమ్ యాక్ట్ ఆఫ్ కైండ్నెస్" పేరుతో యువతలో యాదృచ్ఛిక దయా చర్యల ప్రాధాన్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఉదాహరణకు హైదరాబాద్ లోని కొన్ని విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం ఈ రోజున నిరాశ్రయులకు ఆహారం అందించే కార్యక్రమాలు చేపడుతున్నాయి. కొన్నిచోట్ల రక్తదాన శిబిరాలు, వృక్షారోపణలు కూడా నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్‌లు విస్తృతంగా ప్రచారం పొందుతున్నాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ రోజు తమ దయా చర్యలను పంచుకుంటూ ప్రపంచ మానవతకు స్ఫూర్తి నింపుతున్నారు. అమెరికా లోని 'ఖఙఅఅబఅవం ఖీఙఅఱఎఔఅఱ 2024లో విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాల్లో ఈ దినోత్సవం గుర్తింపుతో కనీసం 25 మిలియన్ల మంది సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో యుద్ధాలు, జాత్యహంకారం, సాంకేతిక ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో దయ అనే మానవతా విలువ అత్యంత అవసరమైంది. మనిషి రోబోట్‌లా మారుతున్న ఈ యుగంలో మనసులో దయ అనే శక్తి ఉన్నంతకాలం మానవత్వం నిలుస్తుంది. కుటుంబంలో పెద్దవారిని గౌరవించడం, పిల్లలకు ప్రేమతో పాఠం చెప్పడం, పశువులను కాపాడడం, ప్రకృతిని సంరక్షించడం ఇవన్నీ దయ యొక్క వివిధ రూపాలు. ఈ దినోత్సవం మనకు గుర్తు చేసే ప్రధాన పాఠం మనలో దయ ఉంటేనే సమాజం శాంతియుతంగా ఉంటుంది. మనసులో ప్రేమ, చేతిలో దయ, చూపులో కరుణ ఉంటే ప్రపంచం స్వర్గంలా మారుతుంది. దయ కేవలం ఒక సద్గుణం కాదు, అది మానవజాతి ఉనికికి ఆధారం. ప్రతి మనిషి తన దైన జీవితంలో చిన్న దయా చర్యను ఆచరిస్తే సమాజం సుశీలంగా, సహనంతో, శాంతిగా నిండిపోతుంది. అందుకే నవంబర్ 13 కేవలం ఒక తేదీ కాదు అది మనిషి మనసును మానవత్వం వైపు మలిచే సంస్కార దినం. దయతో నిండిన మనసే నిజమైన భక్తి, సేవే నిజమైన పూజ. మనం ఇతరుల కోసం ఒక క్షణం ఆగితే, ఒక హృదయం సంతోషిస్తే, అదే ప్రపంచ దయ దినోత్సవానికి సార్థకత.

# తెలంగాణ విప్లవ తేజం కాళోజీ

"ఏ భాష నీది ఏమి వేషమురా/ ఈ భాష ఈ వేషమెవరి కోసమురా/ ఆంగ్లమందున మాటలనగానే/ ఇంత కుల్కెదవెందుకురా రా/ తెలుగు వాడివై తెలుగు రాదనుచు/ సిగ్గులేక ఇంక చెప్పుటెందుకురా అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు, సకిలించు ఆంధ్రుడా చావ వెందుకురా,"!...పర భాషలపై మోజుతో మాతృ భాషను విస్మరించే వారిని కాళోజీ కంటే గొప్పగా హెచ్చరించిన వారెవరూ లేరనేది వాస్తవం. అందుకే ఆయన జయంతి 'తెలంగాణ భాషా దినోత్సవం' అయింది. ఎక్కడో మరాఠాల కుటుంబంలో పుట్టి, వరంగల్‌కు వచ్చి స్థిరపడి 'నాది బడి పలుకుల భాష కాదు.. పలుకు బడుల భాష.. నా మాతృభాష తెలుగు' అని ఎలుగెత్తిన పోరాట యోధుడు. భయం అనేది ఎరుగని కలం వీరుడు కాళోజీ. ఆయన తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచాడు. ఎన్నో సార్లు నిజాం ప్రభుత్వం కాళోజీని వరంగల్లు నుంచి బహిష్కరించింది. "నా గురించి చెప్పు కోవాలంటే ఎక్కడ అన్యాయం జరిగినా ప్రతిఘటిస్తు వచ్చిన, అన్ని ఉద్యమాల్లో ధైర్యంగా పాల్గొన్న, ఎక్కడ అక్రమం జరిగినా దాన్ని ధిక్కరిస్తూ గేయమో, కథో రాసిన. నా గేయాలలో తొంభై ఐదు శాతం ఉద్యమాలపై రాసినవే. అవన్నీ గేయ రూపంలో ఉన్న స్టేటుమెంట్లే." అంటారు కాళోజీ. ఆయన జ్ఞాపకం చేసుకుని నివాళులు అర్పించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ (సెప్టెంబరు 9, 1914 – నవంబరు 13, 2002) "కాళోజీ నారాయణ రావు లేదా కాళోజీ లేదా కాళన్న" గా సుపరిచితులు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడ బడతారు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం రాసినా, హక్కులడిగినా, ఉద్యమం నడిపినా, ప్రజా వాణికి ప్రతిధ్వనిగా నిలిచాయన. మొత్తంగా తెలంగాణ జీవిత చలన శీలి కాళోజీ. ఆజన్మాంతం తెలంగాణ ప్రజల అన్యాయాల గురించే తపించిన మహనీయుడు, వైతాళికుడు కాళోజీ. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణా ఉద్యమ కారుడు. ఆయన 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ పొందాడు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించింది. వరంగల్ లో నెలకొన్న వైద్య విద్యాలయానికి ఆయన పేరు పెట్టబడింది. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి...అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు. ఆయన 1914, సెప్టెంబరు 9 న (కర్నాటక) రాష్ట్రం, బీజాపూర్ జిల్లా లోని రట్టిహల్లి గ్రామంలో జన్మించాడు. తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడ పడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయిత గా ప్రఖ్యాతి గాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహ మాటంగా, నిక్కర్పిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల్లో రూపు కడతాయి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా కలం, గళం ఎత్తిన ఈ శతాబ్దపు మేటి కవి కాళన్న. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం



మడికొండలో స్థిరపడింది. ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చౌమహల్ న్యాయ పాఠశాలలో చేరాడు. తదనంతరం కాళోజీ, అటు తరువాత సిటీ కాలేజీలోనూ, హన్మకొండ లోని కాలేజియేట్ ఉన్నత పాఠశాల లోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939 లో హైదరాబాదు లో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయ శాస్త్రంలో పట్టా పొందాడు. 1930 నుంచే కాళోజీ గ్రంథాలయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుతో కాళోజీ అనుబంధం విడదీయ రానిది. 1940 లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణా రావు, పి.వి.నరసింహారావు వంటి వారితో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు. తెలంగాణలో అక్షర జ్యోతిని వ్యాపింప జేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945 లో పరిషత్తు ద్వితీయ మహా సభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్య సాహసాలను ఆయన అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించి నందుకు ఆయనకు నగర బహిష్కరణ శిక్ష విధించారు. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూర్ విశ్వ విద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర అనన్యం. 1953 లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. 1958 లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసన మండలి సభ్యునిగా ఎన్నికై, 1958 నుండి 60 వరకు పనిచేసారు. రెండేళ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. ఆయన "ఆంధ్ర సారస్వత పరిషత్" వ్యవస్థాపక సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడు. ఆయన తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షునిగా, 1957–61 కాలంలో గ్లోసరీ కమిటీ సభ్యునిగా ఉన్నారు. 1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేశాడు, కానీ ఓడి పోయాడు. కాకతీయ విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా, భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించింది. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ "సామాన్యుడే నా దేవుడు" అని ప్రకటించిన కాళోజీ 2002 నవంబరు 13 న తుదిశ్వాస విడిచాడు. ఆయన మరణా నంతరం ఆయన పార్థివ శరీరాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అంద జేసారు. 1992లో పద్మ విభూషణ్ - భారత రెండవ అత్యున్నత పురస్కారం 1972 లో తామ్రపత్ర పురస్కారంబీ 1968లో "జీవనగీత" రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనువాద పురస్కారం బూర్గుల రామకృష్ణా రావు మెమోరియల్ మొదటి పురస్కారంబీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే 1981లో సత్కారంబీ "ప్రజాకవి" బిరుదుబీ ఆంధ్ర ప్రదేశ్ లో అనేక సాహితీ సంఘాలచే సన్మానాలుబీ రామినేని ఫౌండేషన్ అవార్డుబీ గాడిచర్ల ఫౌండేషన్ అవార్డుబీ కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ వారు 1992 లో డాక్టరేట్‌బీ 1996లో స్వర్ణయ సాహితీ విశాఖ వారి గురజాడ అవార్డుబీ 1996లో కళాసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారం పొందాడు. ఆయన మరాఠీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో పండితుడు. ఎన్నో ఇతర భాషా గ్రంథాలను తెలుగులో అనువదించాడు. 1943 లోనే ఆయన కథల్ని "కాళోజీ కథలు" పేరుతో అప్పట్లో హైదరాబాదులో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన అణా గ్రంథమాల సంస్థ తన పద్యాలుగో ప్రచురణగా ప్రచురించింది. ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర మహాసభ, తెలంగాణ రచయితల సంఘం సంస్థల నిర్మాణంలో కాళోజీ భాగం ఉంది. పాములపర్తి నరసింహారావు లాంటి ఎందరికో ఆయన సాహిత్యంలో, రాజకీయాల్లో మార్గదర్శనం చేశాడు. విశాలాంధ్ర సమస్యలు గమనించి ఆయన 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కలిశాడు. అన్ని సందర్భాల్లో అసలుసిసలైన తెలంగాణ వాదిగా జీవించాడు. పర భాషా జ్ఞానాన్ని సంపాదించు కోవడం అవసరమే. కానీ, ఒక సొంతతో అమ్మ లాంటి మన భాషను నిర్లక్ష్యం చేయడం ఎంత తప్పు. నేటి తరం. తెలుగు పదాలనే మర్చిపోతోంది. ఈ పరిస్థితి పోవాలి. మన తేట తెలుగు భాషకు పూర్వ వైభవం రావాలి అని పరితపించాడు. తెలంగాణ పలుకు బడితో ప్రజల మాట, వ్యధలను ఆయన వ్యక్తం చేసిన తీరు అమోఘం. అందరికీ ఆదర్శప్రాయం.



### కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై

# విస్తృత అవగాహన కల్పించిన ఎంపీ

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై విస్తృత అవగా హన కల్పించి చిట్ట చివరి లబ్ధిదారుని వరకు లబ్ధిని చేకూర్చడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వసతులను మెరుగు పరిచేందుకు అధికారులు సమన్వయం తో కృషి చేయాలని స్థానిక ఎంపీ, (దిశ) జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్ హరీష్ మాధుర్ సూచించారు. బుధవారం దిశ కమిటీ మూడవ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టరేట్ లో దిశ చైర్మన్, ఎంపీ జి.హరీష్ మాధుర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా సంయుక్త కలెక్టర్ దిశ కమిటీ మెంబర్ చైర్మన్ టి.నిశాంతి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీ సూర్యనా రాయణరావు, శాసన సభ్యులు వేగుళ్ల జోగేశ్వర రావు, బండారు సత్యానం దరావులు పాల్గొని డ్వామా, గృహ నిర్మాణ సంస్థ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, వ్యవ సాయ, ఉద్యాన, విద్యా శాఖ, రహదారులు భవనాలు రైల్వే, హాండ్ లూమ్స్, టెక్స్ టైల్స్ వైద్య ఆరోగ్య, నైపుణ్య అభివృద్ధి ఫుడ్ ప్రాసెసింగ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, జల జీవన్ మిషన్, జాతీయ ఆరోగ్య మిషన్, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవల ప్మెంట్ సర్వీసెస్, పీఎంజిఎస్వై రోడ్లు, బిఎస్ఎన్ ఎల్ రైల్వే ప్రాజెక్టులు సమగ్ర శిక్ష, సీఎం సూర్యఘర్, స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రాజెక్టుల పురోగతి పై ప్రస్తావించారు.మరీ ముఖ్యంగా జిల్లాలో వెనుక బడిన శాఖల అధికారులు పనితీరు మెరుగుపరుచుకొని ఆశించిన పురోగతిని సాధించాలని దిశ చైర్మన్ ఎంపీ



జి.హరీష్ మాదర్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరు, సమన్వయం, పర్యవే క్షణకు దిశ కమిటీని ఏర్పా టు చేశామని జిల్లా జా యింట్ కలెక్టర్ సభకు వివరించారు. అనంతరం నిర్దేశించిన ఎజెండాలోని ప్రధానాంశాలపై సమీక్షించారు. జెసి మాట్లాడుతూ జిల్లా దిశ కమిటీ సమావేశం ద్వారా జిల్లా సంక్షేమ అభివృద్ధికి కృషి చేయాలని దిశ కమిటీ సభ్యుల కు వివిధ శాఖల అధికారు లకు సూచించారు. అధ్యక్షులు సభ్యులు సూచించిన అంశాలపై అధికారులు మరింత దృష్టి పెట్టి, మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాను అభ్యుదయ పదంలో నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అను గుణంగా ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి ప్రజా ప్రతినిధులకు కూడా ఆ యొక్క వివరాలను సమర్పించిన యెడల కేంద్ర ఉన్నతాధి కారులతో సంప్ర దింపులు జరిపి నిధులు తీసుకు రావడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు.ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి ప్రజలకు చేరాలని, దిశ కమిటీ అధ్యక్షులు సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను విజయవంతం చేయాలన్నారు. అధికారుల నివేదికల ఆధారంగా, సమస్యాత్మక అంశాలు గుర్తించి వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో అసంపూర్తి పనులు చాలా ఉన్నాయన్నారు. నేషనల్ హైవే పనులు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా అన్ని రంగాలలో సుస్థిరాభివృద్ధి చెందే విధంగా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయం తో ఎటువంటి సమన్వయ గ్యాప్లకు తావు లేకుండా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి జిల్లా పరిషత్ సీఈవో వివిఎస్ లక్ష్మణ రావు స్థానిక ప్రజాప్రతిని ధులు జిల్లా స్థాయి అధికా రులు పాల్గొన్నారు.

### పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడంలో

# తెదేపా ముందుంటుంది



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్ళాలని సూచన తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం,బలగమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో కొత్తపేట బండారు బులి సత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో మండల, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచనల ప్రకారం జరిగిన ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, గ్రామ మరియు బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ గుర్తింపు ఇస్తుంది. కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం, సైనికులు." అని పేర్కొన్నారు. పదవులు పొందిన వారు అలంకారప్రాయంగా కాకుండా, ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, కూటమి సూచించిన అభ్యర్థుల విజయం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు నడవాలని ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. అనంతరం భోజన కార్యక్రమం నిర్వహించగా, స్వయంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నాయకులు, కార్యకర్తలకు భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్, అలాగే నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాయవరం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వనసమారాధన

### ముఖ్య అతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ చొల్లంగి శ్రీధర్



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కార్తీక మాస వనసమారాధన పురస్కరించుకుని మండల కేంద్రమైన రాయవరం విద్యుత్ సబ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది అంతా కలిసి సబ్ స్టేషన్ ప్రాంగణంలో వనభోజనాల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. విద్యుత్ శాఖ ఎ.ఇ సందాక శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ చొల్లంగి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని అందరితో కలిసి తొలుత పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అంతా కలిసి సహపంక్తి భోజనాలు చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ లో సిబ్బంది తో పాటు, అనపర్తి, బిక్కవోలు సబ్ స్టేషన్ లకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ శాఖ అధికారులతో పాటు, మండలంలోని పలు శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు,పలు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# వాడపాలెం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** వాడపాలెం ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన జరిగినది కొత్తపేట శాసనసభ్యులు ప్రియతమ నాయకులు బండారు సత్యానందరావు విచ్చేసి వాడపాలెం ఆర్యవైశ్య సంఘ భవనంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి నారు తదుపరి అన్న సమారాధన కార్యక్రమం జరిగింది వాడపాలెం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీకాకుళపూ భీమేశ్వరరావు పచ్చిపులుసు తాతారావు శ్రీకాకుళపు వీరబాబు మరియు వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య యువకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా కొత్తపేట మండల ఆర్యవైశ్య సంఘం తరపున వాడపాలెం ఆర్యవైశ్య సంఘ భవనం అభివృద్ధి కొరకు 5000/రూపాయలు ప్రకటించడం జరిగింది కొత్తపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వై పవన్ కుమార్ తెలియజేశారు.

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం



**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్రేయపురం గ్రామంలో కిమ్స్ హాస్పిటల్స్, మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ మరియు అడాప్ట్ ఎ విలేజ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించిరు ఈ కార్యక్రమంలో కిమ్స్ అధినేత చైతన్య రాజు, యువ నాయకులు బండారు సంజీవ్ వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు ముదునూరి రామభద్రాజు గాదిరాజు ప్రసాదరాజు వీరితో పాటు సంస్థల ప్రతినిధులు, డాక్టర్స్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థికి శారీరక మానసిక దృఢత్వానికి

# క్రీడలు ఎంతగానో దోహదపడతాయి

### ఎంపీఎస్ వార్షిక క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో సీఐ సురేష్



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతి సంవత్సరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండపేట ఎంపీఎస్ విద్యా సంస్థలు నిర్వహించే వార్షిక క్రీడా పోటీలను సీఐ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తొలుత జాతీయ జెండాను ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు ఆవిష్కరించగా స్కూల్ జెండాను సీఐ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు అత్యంత ఆకర్షణీయంగా మార్చ్ ఫాస్ట్ నిర్వహించి సీఐకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన క్రీడా జ్యోతిని వెలిగించారు. జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తన చిన్నతనంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారమని, ఇప్పుడు కూడా అన్ని విద్యా సంస్థలు క్రీడలకు కొంత సమయం కేటాయించాలని సూచించారు. క్రీడలు విద్యార్థులను మానసికంగా, శారీరకంగా దృఢత్వాన్ని చేకూరుస్తాయన్నారు. ముఖ్యంగా మార్చ్ ఫాస్ట్ ఎంతో లయబద్ధంగా నిర్వహించారని, దీనిని బట్టి ఈ స్కూల్లో విద్యార్థులకు విద్యను ఎంత అంకితభావంతో నేర్పిస్తారో అర్థం చేసుకోవచ్చన్నారు. స్కూల్ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సీఐను చిన్నారావు మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్, కళాశాల ప్రిన్సిపాల్ సాయి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. తొలి రోజు విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. మూడు రోజులు పాటు జరిగే ఈ పోటీలు ఈ నెల 14న ముగియనున్నాయి.

### డిస్ట్రిక్ట్ బాక్సింగ్ పోటీలలో

# సాయి మార్షల్ ఆర్ట్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పిఠాపురం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పిఠాపురం ఆర్ఆర్ బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఉదయం జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ది అమలాపురం జూనియర్ ఇంటర్ అండ్ డిగ్రీ కాలేజీలో ఉన్న సాయి మార్షల్ ఆర్ట్స్ స్కూల్ నుండి సుమారు 8 మంది ఈ బాక్సింగ్ పోటిల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు అని సాయి మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ దేశంశెట్టి సాయిబాబు తెలియచేసారు. వీరిలో బి.వేద సంహిత, నిత్య శ్రీ, సి.హెచ్.లాస్య, నందు, మహి గోల్డ్ మెడల్స్ సాదించగా డి.వెంకట హవన్, సి.హెచ్.పద్మశ్రీ సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. పిఠాపురం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఉదయం జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నలమూలల నుండి 300 మంది బాల బాలికల పాల్గొన్నారు. ఈ పోటీలను కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసి యేషన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి నాగేంద్ర కుమార్, ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు కే. పద్మనాభం, ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. సురేష్ కుమార్, జిల్లా రగ్బి అసోసియేషన్ చైర్మన్ వియ్యపు రమనరాజు పోటీలను ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. న్యాయ నిర్ణేతలుగా యు.లోవరాజు, జి.శివప్రసాద్, పి. అచ్చిరాజు, బి.సతీష్, వ్యవహరించారు. నిర్వహణ కార్యదర్శి పి.లక్ష్మణరావు ఈ పోటీలో ఓవరాల్ ఛాంపియన్‌గా పిఠాపురం, రెండవ స్థానంలో భావారం, మూడో స్థానంలో కత్తిపూడి నిలిచిందని నిర్వహణ కార్యదర్శి కోచ్ పి.లక్ష్మణరావు తెలిపారు. పిఠాపురం ఆర్ఆర్బీస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగాయి.

### పేదవాడి ఇంటి కల సాకారం చేయడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతీ పేదవాడి ఇంటి కల సాకారం చేయడమే తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వ లక్ష్యమని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 ద్వారా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా లక్షల గృహ ప్రవేశాల తో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేవని చెప్పారు. ఇందులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 8869 గృహ ప్రవేశాలు జరిగాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అందరికీ ఇళ్లు హామీ మేరకు 17 నెలల్లో ఈ మూడు లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసినట్టు వివరించారు. అలాగే రూరల్ ఏరియాలలో సొంత గృహం కోసం ఎదురు చూస్తున్న వారికి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# నిత్యా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళం



**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం, దమ్మపేట మండలం, మందలపల్లి వాస్తవ్యులు గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు 1,00,116/- రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు అని డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి నల్లం చక్రధర్‌రావు తెలియజేశారు.

# ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామి అన్నదాన పథకమునకు విరాళం







**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామి ఆలయానికి పోటెత్తినజన సందోహం హైదరాబాద్ వాస్తవ్యులు గొల్లపూడి మారుతీ పట్టాభిరామారావు శైలజ దంపతులు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకమునకు రూ.50,116/-లు విరాళంగా, మగటపల్లి వాస్తవ్యులు నామన లక్ష్మణ్ మౌనిక లక్ష్మి దంపతులు అన్నదాన పథకమునకు రూ.10,116/- లు విరాళంగా, హైదరాబాద్ వాస్తవ్యులు వెలువలి విక్రమ్ పావని దంపతులు అన్నదాన పథకమునకు రూ.5,116/-లు విరాళంగా సమర్పించియున్నారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనదని కార్యనిర్వాహణాధికారి తెలియజేశారు.

### రమేష్ సంతాప స్మరణ సభలో పాల్గొన్న

# జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిలో కీలక పాత్రదారుడు రమేష్ రాజు కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు స్వర్గస్తులైన విషయం తెలిసినదే. కొత్తపేటలో మాజీ అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు ఇంటి వద్ద రమేష్ రాజు సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి చిర్ల జగ్గిరెడ్డి హాజరయ్యారు. ముఖ్య నాయకులతో కలిసి రమేష్ రాజు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రమేష్ రాజు మరణం నాకు మా కుటుంబానికి అలాగే మన పార్టీ కూడా తీరని లోటనీ అలాగే వాడపల్లి దేవస్థానం యొక్క బాధ్యతలు రెండుసార్లు అప్పగించిన ఒక్క మచ్చ కూడా లేకుండా పనిచేసి నాకు అలాగే పార్టీకి మంచి పేరు తీసుకొచ్చిన వ్యక్తి రమేష్ రాజు ఈరోజు జరుగుతున్నటువంటి వాడపల్లిలో అన్నదాన మండపం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రమేష్ రాజు చైర్మన్గా ఉండగా శంకుస్థాపన చేసింది అన్నారు. అనంతరం రమేష్ రాజు అకాల మరణానికి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, మండల బూత్ మేనేజర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇద్దరు గంజాయి ముద్దాయిల అరెస్టు

జగ్గంపేట, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపీఎస్‌కు వచ్చిన సమాచారం మేరకు పెద్దాపురం ఎస్‌డిపిఓ శ్రీహరి రాజు పర్యవేక్షణలో జగ్గంపేట మండలం, రామవరం గ్రామం, రంగవల్లి నగర్ ఎదురుగా, వైజాగ్ నుండి రాజమండ్రి వైపు పోవు జాతీయ రహదారి16 రోడ్ పై చెకింగ్ చేస్తుండగా ఒక అశోక్ లైలాండ్ గూడ్స్ వెహికిల్ ను స్వాధీనం చేసుకుని 2 పురుష ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 213.28 కేజీల గంజాయిని మరియు 1 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది అని సిఐవైఆర్కే శ్రీనివాస్ తెలిపారు.



**ముద్దాయిలు వివరాలు:-**

1) 1. మహమ్మద్ షాహిద్, తసవ్వర్, వయస్సు 36 సంవత్సరాలు, ఖోకాని గ్రామం, కటౌలి మండలం, ముజాఫర్నగర్ జిల్లా, ఉత్తరప్రదేశ్.

2) రోహిత్ శర్మ, సునీల్ శర్మ, వయస్సు 21 సంవత్సరాలు, కటౌలి గ్రామం మరియు మండలం, ముజాఫర్నగర్ జిల్లా, ఉత్తరప్రదేశ్. వారి వద్ద మొత్తం 213.28 కిలోల గంజాయి (99 ప్యాకెట్లలో ప్యాక్ చేయబడినది), ధర రూ.10,66,400/- విలువైన గంజాయి, అశోక్ లైలాండ్ గూడ్స్ వెహికిల్ (యుపి12బిటి5652)విలువ రూ. 6,00,000/- ఒక మరియు స్మార్ట్ ఫోన్ విలువ రూ. 5,000/ (మొత్తం విలువ ?16,71,400/ - ముద్దాయిల వద్ద స్వాధీనం చేసుకొని జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లో Cr.No.360/2025 U/Sec.8(c) r/w 20(b) (ii) (C) NDPSగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ పర్యవేక్షణలో పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో ముద్దాయి లను అరెస్ట్ చేసి జగ్గంపేట సీఐ వైఆర్‌కె దర్యాప్తులో పాల్గొన్న జగ్గంపేట ఎస్సై టి.రఘునాధ రావు మరియు సిబ్బందిని ఉన్నత అధికారులు అభినందనలు తెలియజేశారు. పై ముద్దాయిలను రిమాండ్ రిపోర్ట్ తో పెద్దాపురం కోర్టు వద్ద హాజరు పరిచినట్లు తెలిపారు.

### జనసేన నాయకులు డాక్టర్ బోండా సూర్యారావు చేతులు మీదుగా

# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ




కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ : రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో శిరిగినీడి దేవాంస్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జి. కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రతి ఏటా పుట్టినరోజు వస్తూ వెళ్తుంటాదని అయితే దాని సార్థకతకు ఏదైనా సేవా కార్యక్రమం చేయాలని అన్నారు. డాక్టర్ బొండా సూర్యారావు మాట్లాడుతూ రోజురోజుకీ చలి తీవ్రత పెరుగుతున్నందున దుప్పట్లు వృద్ధులకు ఎంతో ఉపయుక్తమన్నారు. వృద్ధులకు దుప్పట్లు సమకూర్చిన దేవాంశ తల్లిదండ్రులు రమ్య, నగేష్ కుమార్‌లు అభినందనీయులని అన్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి వృద్ధులకు దుప్పట్ల తో పాటు మిఠాయిలు, భోజన ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, అడబాల సత్యనారాయణ, ఎస్.శ్రీ నగేష్, రాజా, న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్తిపాడులో పీఎంఎవై గృహ ప్రవేశాల వేడుకలో

# పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

### లబ్ధిదారులకు తాళాలు, గృహ మంజూరు పత్రాలు ఎమ్మెల్యే సత్యప్రభ పంపిణీ

ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన నాయకులు మేడిశెట్టి బాబి చేతుల మీదుగా గృహ ప్రవేశాల వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు తాళాలు మరియు నూతన గృహ నిర్మాణం మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా




సుమారు 964 మంది లబ్ధిదారుల ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని, వారందరికీ తాళాలు అందచేయడం జరిగిందన్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీలో 269 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని,వాటి నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిప్రారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు, ఎమ్మార్వో సూర్యప్రభ, ఎంపీడీఓ కుమార్ బాబు, హౌసింగ్ డిఈ సువర్ణ రాజు, రాష్ట్ర ఖాదీ, చిన్న పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, నాయకులు యాళ్ల జగదీశ్, యర్రాబత్తుల గోవిందు నాయుడు, మంతెన వెంకటరమణ, ఇళ్ల అప్పారావు, కరణం సుబ్రహ్మణ్యం, గాబు సుభాష్, చెక్కపల్లి నవీన్, తదితరులు ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు.

### ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు

# సైకిల్స్ పంపిణీ చేసిన డీఎస్పీ బంగార్రాజు



కరప, విశ్వం వాయిస్ న్యూస్ : కరప నక్కా సత్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న విద్యార్థినులకు బుధవారం కరప గ్రామానికి చెందిన విజయవాడ పోలీస్ డిపార్ట్మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ బంగార్రాజు తల్లి (ఉడత అచయ్యమ్మ) గారి జ్ఞాపకార్థంగా దూర ప్రాంతాలనుంచి వస్తున్న పేద విద్యార్థినులకు 10 సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకొని ఇంతటి స్థాయికి వచ్చాను అన్నారు. ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులు అందరూ కూడా భవిషత్తులో మంచి స్థాయికి వెళ్లాలని ఆయన అన్నారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆట,పాటలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొవాలని అన్నారు. మా అమ్మ గారి స్ఫూర్తి తో ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి వైద్య విద్య ఆశయంపై నీళ్లు చల్లద్దు...

### వైద్య కళాశాలలు ప్రైవేటీకరణను పూర్తిస్థాయిలో అడ్డుకుంటాం : ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ : రాష్ట్రం లో వైసిపి హయంలో ఏర్పాటు చేసిన 17 వైద్య కళాశాల లను ప్రైవేటు పరం చేయాలని ఈ కూటమి ప్రభుత్వం చూస్తుందని దీనిని వైసిపి అడ్డుకుంటుందని మండపేట నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ రాష్ట్ర శాసనమండలి సబార్డీ నెట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ధ్వజమెత్తారు. మండపేటలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తోట త్రిమూర్తులు నేతృత్వంలో తహసిల్దార్ తేజేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తూ, ఉచిత వైద్య సేవలను కోల్పోయేలా చేస్తున్న పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గత వైసీపీ ప్రభుత్వం ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలనే సంకల్పంతో 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని ప్రారంభించిందన్నారు.వైసీపీ హయాంలోనే 7 కాలేజీలు పూర్తి కాగా, 5లో అడ్మిషన్లు మొదలయ్యాయన్నారు. మరో 10లో పనులు వివిధ దశల్లో ఉన్నాయనీ పేర్కొన్నారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం పీపీపీ పేరుతో వీటిని ప్రైవేటు చేతుల్లో ఇవ్వడం ద్వారా పేదల ఆశలపై నీళ్లు జల్లుతోందని తప్పుబట్టారు.2023-24 అకడమిక్ ఇయర్‌లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభమై, 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. పులివెందుల, పాడేరు కాలేజీల పనులు పూర్తి కాగా, 2024-25లో అడ్మిషన్లు జరగాల్సి ఉందన్నారు.రాష్ట్రంలో తొలి దశలో పులివెందుల, మార్కాపురం, మదనపల్లె, అదోని కాలేజీలు రెండో దశలో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం కాలేజీలు పీపీపీ కు బదిలీ కావడం వల్ల 2025-26లో 1,750 సీట్లతో మొత్తం 2,450 ఎంబీబీఎస్ సీట్లు కోల్పోతామని అవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది 750 సీట్లు సమకూరాల్సి ఉన్నా, ప్రభుత్వ కక్షపూరిత విధానాలతో 700 సీట్లు లోపించాయన్నారు. నాబార్డ్ నుంచి కేంద్ర ప్రభుత్వ సహాయాలు వచ్చాయన్నారు. నిధుల లోటు అనేది అవాస్తవమని పేర్కొన్నారు. ఏటా రూ.1,000 కోట్ల చొప్పున 5 ఏళ్లలో కాలేజీలు పూర్తి చేయవచ్చని సూచించారు.ప్రైవేటీకరణ వల్ల అనుబంధ బోధనా ఆసుపత్రుల్లో పేదలకు పూర్తి ఉచిత సేవలు అందవనీ ఆవేదన వ్యక్తం చేశారు. రోగ నిర్ధారణ, ఇన్‌పేషెంట్ చార్జీలు, మందులకు ఫీజులు వసూలు చేస్తారని త్రిమూర్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీలు ఏర్పడితే ఆ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ సేవలు, సూపర్ స్పెషాలిటీ నిపుణులు, నర్సింగ్ కాలేజీలు, పారా మెడికల్ శిక్షణలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. తద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. మొత్తం ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.గతంలో టిడిపి నాయకులు మెడికల్ సీట్ల భర్తీలో సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్ ఆర్ ఐ కోటాలు రద్దు చేసి అన్ని సీట్లు కన్వీనర్ కోటాలో భర్తీ చేస్తామని చెప్పి, ఎన్నికల తర్వాత మార్పులు తెచ్చారని గుర్తు చేశారు. వైసీపీ డిమాండ్ ప్రకారం, ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ కోరారు. మిగిలిన 17 కాలేజీల నిర్మాణాలు పూర్తి చేసి, అన్నింటినీ ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు, దానికి జిఓలు సవరించాలని కోరారు. ఈ అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారని తగిన రీతిలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఓవైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం 14వ వార్డు రావి చెట్టు మున్సిపల్ లైబ్రరీ వద్ద ఇంచార్జ శెట్టి నాగేశ్వరావు ఏర్పాటు చేసినటువంటి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట పాల్గొని ప్రజల వద్ద సంతకాలు సేకరించి ప్రజలు ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ వల్ల నష్టపోయే విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, జెడ్పీటీసీ కుడిపూడి రాంబాబు, మున్సిపల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, రాష్ట్ర వైసిపి ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల సుధాకర్, పట్టణ వైసీపీ కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, కౌన్సిలర్స్ మందపల్లి రవి కుమార్, నీలం దుర్గ, మెండు బాపిరాజు, రాష్ట్ర వైసిపి బీసీ సెల్ కార్యదర్శి యాంద్ర ప్రభాకరరావు బుజ్జి, శెట్టి నాగేశ్వరరావు, జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట అయ్యప్ప, కోణాల చంద్ర బోస్, నియోజక వర్గ వైసిపి ఐటీ వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్న బాబు, వైసిపి సీనియర్ నాయకులు వల్లూరు రామకృష్ణ, పెంకే గంగాధర్, పెంకే వెంకట్రావు, జిల్లా వైసిపి కార్యదర్శి టెకిముడి శ్రీనివాస్, మాజీ వైసిపి టౌన్ ప్రెసిడెంట్ ముమ్మిడివరపు బాపిరాజు,కోళ్ళ శ్రీను,జొన్నపల్లి సత్తిబాబు, ఈలి తాతాజీ, వాసంశెట్టి రాధాకృష్ణ, మట్టపర్తి గోవింద రాజు, లేగా వెంకటేశ్వర రావు, శాఖ సత్యనారాయణ, తణుకు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల అధికారులకు

# వీడియో పునశ్చరణ శిక్షణ




శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని అందరు బూత్ స్థాయి ఎన్నికల అధికార్లు, పర్యవేక్షకులకూ కలిపి దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రత్యేక తీవ్రమైన 2026 -2027 పునశ్చరణ శిక్షణను బుధవారం నిర్వహించింది. స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఉప తాహసిల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఒక నిర్దిష్ట అధికార పరిధిలోని నిర్దిష్ట ఎన్నికలకు ఓటు వేయడానికి అర్హులైన వ్యక్తుల జాబితాలను రూపొందించి సంకలనం చేయడం, ఈ జాబితాల సాధారణ విభజన ప్రధానంగా పోలింగ్ ప్రదేశాల్లో ఎన్నికల అధికారుల విధులు, ఇంకా పలు అంశాలపై ఎన్నికల సంఘం పునశ్చరణ చేసింది. ఎన్నికల అధికారులకు తగు మార్గనిర్దేశం చేసింది. ఈ సందర్భంగా ఉప తాహసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఐదుగురు ఎన్నికల పర్యవేక్షకుల పర్యవేక్షణలో ప్రతీ బూత్ స్థాయి ఎన్నికల అధికారీ కూడా ప్రతీ ఓటరు ఇంటికీ ఒకటికి రెండు సార్లు ఓటర్ల జాబితాలోని ఓటర్ల పేర్లను పరిశీలించి నిర్ధారణ చేయాలి అన్నారు. అవసరమైన ఓటర్ల విషయంలో మార్పులు, చేర్పులు, సవరణలను అంతర్జాలంలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్టు నిర్దిష్టమైన సమయానికి ఓటర్ల మ్యాపింగ్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికార్లు అందరికీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ పునశ్చరణ శిక్షణలో పాల్గొన్న అందరు ఎన్నికల అధికార్లు అందరికీ ప్రత్యేకంగా వారి హాజరును నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓటర్ల నమోదు అధికారి నాగం వీరసూర్య వెంకట రామారావు, మండపం వీఆర్వో తాటిపాక అచ్యుతం, గౌరంపేట వీఆర్వో బందిలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# గురుస్వాములకు ఘన సత్కారం



శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి శివార్లలో స్వాముల వన మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇప్పటికే 18 సార్లు స్వామి అయ్యప్ప మాలధారణను విజయవంతంగా పూర్తి చేసిన చిన్నాల రామకృష్ణ , గంద్రేటి మానీలు, అడబాల వీరబాబు, గౌతు దొరబాబు, దేశలింక వెంకటరమణ గురు స్వాములను ఈ సందర్భంగా మిగతా మాలధారులు అందరూ ఘనంగా సత్కరించారు.

# కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకన్న ఆదాయం



కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ : కోనసీమ తిరుపతి కోనసీమ తిరుపతి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఈరోజు ఆదాయం నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,40,714 /- లుశాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,75,664 /- లు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 1,280 /-శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుమ 68,650/- లు విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 70,600/-లు తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 400 /-లడ్డు మహా ప్రసాదం టిక్కెట్లు ద్వారా వచ్చిన రుసుము 2,100 /- లు కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 6,760 /- లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము. 1,24,710 /-పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 30,440 /-ఆన్లైన్ ద్వారా ఆదాయం, 95,596 /-లు మొత్తం రుసుము రూ.7,32,804 /-లు వచ్చిందని డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు తెలియజేశారు.

# వైకాపా నేతలు నిరసన ర్యాలీకి వెళ్లకుండా హౌస్ అరెస్టులు

అంబాజీపేట/పి.గన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్ : డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలో 4 మండలాల్లో వైకాపా మండల అధ్యక్షులను పోలీసులు హౌస్ అరెస్టులు చేశారు. బుధవారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన మెడికల్ కాలేజీ ప్రైవేటికరణ ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ కార్యక్రమనికి వెళ్లకుండా అర్ధరాత్రి సమయంలో వచ్చి ముందస్తుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పి.గన్నవరం నియోజవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావుని హౌస్ అరెస్ట్ చేశారు. నాలుగు మండలాల్లో వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షులను హౌస్ అరెస్టు చేశారు. అంబాజీపేట వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్ర శేఖర్ ఆయన నివాస గృహంలో హౌస్ అరెస్ట్ చేశారు. మండలంలో వైకాపా నేతలను ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు.

### టీడీపీ అంటేనే కార్యకర్తల పార్టీ...

# పార్టీకి కార్యకర్తలే బలం..

**18న నగరానికి లోకేష్ వస్తున్నారు**

**క్యూబ్ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అంటేనే కార్య కర్తల పార్టీ అని... పార్టీకి కార్యకర్తలే బలమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళగిరి తరువాత రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికే ఎక్కువ నామినేటెడ్ పదవులు వచ్చాయని ఆయన అన్నారు. స్థానిక ఆనంద రీజెన్సీలోని పందిరి హాల్లో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు... యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు... బూత్ (క్యూబ్స్) కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం ఈ రోజు పండుగ వాతావరణంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఇన్‌ఛార్జ్‌లు... యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు... బూత్ కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తాము అందరిని కలుపుకుని ముందుకు సాగుతున్నామని, అందరికి గౌరవం దక్కేలా చూస్తున్నామన్నారు. మనంతా క్రమ శిక్షణతో పని చేస్తూ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు చాలా కష్టపడ్డామన్నారు. అలుపెరగని పోరాటాలు చేసామన్నారు. ప్రజల పక్షాన పోరాడినందుకే గత వైకాపా ప్రభుత్వం తమపై కేసులు పెట్టిందని, అయినా వాటి గురించి పట్టించుకోకుండా కేడర్ కోసం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేశామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అంతే కాకుండా తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున పేద విద్యార్థులకు ఫీజులు నిమిత్తం, పేదలకు వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేస్తున్నట్టు తెలిపారు. ఆలయాల అభివృద్ధి సహకారం అందిస్తున్నామన్నారు. వివిధ సంస్థల నుంచి ఈ 15 నెలల్లోనే సుమారు రూ. 7.60 కోట్లు సీఎస్ఆర్ నిధులు తీసుకువచ్చి వివిధ సేవా కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు. నగరంలో 30 పార్కులన అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ప్రతి కమిటీలో, అలాగే ఎండోమెంట్ కమిటీల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికీ ఎప్పటికీ రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోటన్నారు. నగరంలో శాంతి భద్రతల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. బ్లేడ్ మరియు గంజాయి బ్యాచ్ లను అరికట్టడం జరిగిందన్నారు. 24/7... 356 రోజుల పాటు... 360 డిగ్రీల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి పాటు పడతామన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల కోసం మంత్రి నారా లోకేష్ ఈ నెల 18న రాజమహేంద్రవరం వస్తున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు, కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, తాడేపల్లిగూడెం పరిశీలకుల నక్కా చిట్టిబాబు, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, నాయకులు దొండపాటి సత్యంబాబు, మాలే విజయలక్ష్మి, ఉప్పులూరి జానకి రామయ్య, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, మొటమాటి సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవ చేయాలన్న సంకల్పంతోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, నగరంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పని చేస్తున్నారని అన్నారు. మనమంతా కలిసి కట్టుగా ఉంటూ అన్నీ సాధించుకుందామని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కమిట్‌మెంట్‌తో పని చేసిన ప్రతి ఒక్కరికీ పదవులు దక్కాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా కేవలం మన రాజమహేంద్రవరంలోనే ఏడాదిన్నరలోపే అన్ని కమిటీలు వేయడం జరిగిందని, దాని వెనుక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. అందరం ఒకే మాటపై ముందుకు సాగుతూ ఏ ఎన్నికల్లో అయినా మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడండి...

**పేద విద్యార్థుల డాక్టర్లు అవ్వాలన్న ఆశలను చంద్రబాబు నాశనం చేశారు**

**17 మెడికల్ కాలేజీలను కాపాడుకుందాం.....**

**చంద్రబాబు దుర్మార్గపు ఆలోచన విరమించేదాక జగనన్న పోరాటం ఆగదు**

**వైయస్సార్సీపి జాతీయ అధికార ప్రతినిధి, మాజీ పార్లమెంటు సభ్యుడు మార్గాని భరత్ రామ్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి సిటీలో వైఎస్సార్సీపీ అధినేత వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైయస్సార్సీపి జాతీయ అధికార ప్రతినిధి,మాజీ పార్లమెంటు సభ్యుడు మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి వినతి పత్రం అందచేసారు. రాజమహేంద్రవరం కంబాల చెరువు, లలితా జ్యూవెలరీ గాంధీ బొమ్మ వద్ద నుంచి దేవిచౌక్ మీదుగా లక్ష్మీవారపుపేట ప్రధాన రహదారి మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి భారీ సంఖ్యలో ర్యాలీగా చేరుకున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ నిరసిస్తూ వై. యస్.ఆర్.సి.పి పార్టీ పిలుపు మేరకు పార్టీ నాయకులు మహిళామణులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున వందలాది బైక్‌లతో, అన్ని విభాగాల సెల్ కమిటీలు, ప్రజలు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. భరత్ రామ్ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజల సంక్షేమం విద్యార్థుల భవిత మీద ఎంతో దూరదృష్టి ఉన్న మన జగనన్న పేద మధ్య తరగతి విద్యార్థులు మెడికల్ కాలేజీలలో చదివే విధముగా రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టారు తరువాత పదవిలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కుట్రపూరితంగా ఆ కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారు. దీనికి నిరసనగా జగనన్న పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగముగా ఇవాళ ఈ ర్యాలీ చేపట్టామని ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుంది అని భరత్ పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలని ఈ ప్రభుత్వం ఆశిస్తే ప్రైవేటీకరణ ఆపాలని లేని పక్షంలో మా పోరాటం సాగుతూనే ఉంటుంది అని పేద పిల్లల చదువు కు ఆటంకం కలిగిస్తే సహించేది లేదని భరత్ తెలిపారు. ఈ ర్యాలీకి ప్రజల నుండి అనూహ్యమైన స్పందన లభించింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం లోనికి చేరుకుని పార్టీ నేతలు రెవెన్యూ అధికారిణికి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమం లో వైఎస్ఆర్ సీపీ నేతలు శ్రేణులు, కార్యకర్తలు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# విద్య అక్షరాస్యతపై అవగాహన ర్యాలీ

**మహిళా సాధికారిక ముఖ్య అంశాలపై వివరణ - ఆదిత్య ఇరు కళాశాలలు ప్రత్యేక సేవ శిబిరాలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో ప్రత్యేక సేవ శిబిరంలో కొంతమూరులోని అంజనానగర్ లో మరల చెరువు పూడిక తీసి వ్యర్థపదార్థాలను పనికిరాని చెట్లను కొట్టి ఆదిత్య డిగ్రీ కళాశాలల బాలురు శ్రమదానం చేపట్టారు. బుధవారం విద్య గురించి అక్షరాస్యతపై అవగాహన ర్యాలీలు చేయడం జరిగింది.కొంతమూరు వైస్ ప్రెసిడెంట్ బంగారు రాజు బాలుర ర్యాలీ ప్రారంభించగా, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీని మళ్ళ వెంకట్ రాజు,ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ తన్నీరు జయప్రద ప్రారంభించారు.ముందుగా డాక్టర్ జయప్రద వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలను (ఉమెన్ ఎంపవర్మెంట్) మహిళా సాధికారిక గురించి తరగతిని తీసుకున్నారు. తదుపరి బ్రహ్మకుమారీస్ పాల్గొని పార్వతి కొన్నివిషయాలు సానుకూల ఆలోచనలు, ధ్యానం వంటివి ప్రయోగాత్మకంగా చేసి విద్యార్థుల మనసును స్వాంతన పరిచారు. ఏకాగ్రతకు ఒత్తిడిని జయించడానికి ప్రశాంతతకు కొన్ని విషయాలను సూచించారు. అనంతరం విజయ శంకర సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ వచ్చి తాను ఒకప్పుడు ఎన్ఎస్ఎస్ విద్యార్థిని క్రమశిక్షణతో ఎన్ఎస్ఎస్ క్యాంపుల్లో ఎలా మెలగాలో వంటి మెలకువలను నేర్పి సమాజానికి స్వచ్ఛంద సేవ ఆవశ్యకత ఎంతో ఉన్నదని ప్రతివారు ఆ దిశగా పయనించాలని అటువంటి వారికి డబ్బుకు లోటు ఉండదని సమాజానికి ఎంతో కొంత సేవ చేయడం ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ యొక్క కర్తవ్యం అని బోధించారు. తదుపరి భోజనానంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్,యూనిట్ -1పి. రామకృష్ణ, (యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్) యూనిట్ -2 కె.శివరామకృష్ణలు, డాక్టర్ జీవీఎస్ నాగేశ్వర రావు ఆదర్శనీయులని చైనా వరకు వెళ్లారంటే వారి తపన ఎంతో ముఖ్యమని అది ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. అనంతరం వాలంటీర్లు రేపటి ఐ క్యాంపుకు రావాలని చెప్పడానికి సర్వేకు బయలుదేరారు.




# క్వారీ ప్రాంతంలో పేదల ఇంటికి గృహప్రవేశం

**పేదల సొంత ఇంటికల నెరవేరుతోంది - షరతులులేని సంక్షేమ అమలు చేస్తున్న ప్రభుత్వం**

**కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి, రుడా చైర్మన్, కమిషనర్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పేద మధ్య తరగతి ప్రజల సొంత ఇంటికల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. క్వారీ ప్రాంతంలోని 46వ డివిజన్ రామదాసు పేటలో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో పూర్తి చేసిన గృహానికి బుధవారం గృహ ప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, కమిషనర్ రాహుల్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 17నెలల్లో అర్బన్లో రూ.14.95 కోట్ల వ్యయంతో 3097 గృహాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేస్తున్నామని చెప్పారు. గతంలో ఈ గృహాలకు రూ.1.80 లక్షలు ఇచ్చేవారని, కూటమి ప్రభుత్వం మరో రూ.50 వేలు అదనంగా ఇస్తూ గృహ నిర్మాణానికి 20 టన్నుల ఇసుక ఉచితంగా అందచేస్తోందని చెప్పారు. తమ ప్రభుత్వం షరతులు లేని సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఆయన చెప్పారు. గత వైసీపీ పాలకులు ఇళ్ళ స్థలాల పేరుతో ప్రజలను మభ్యపెట్టారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. వైసీపీ చట్టబద్ధతలేని ఆ పట్టాలకు చట్టబద్ధత కల్పించి లబ్ధిదారులకు త్వరలో అందచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పేదలకు రెండు సెంట్ల చొప్పున ఇళ్ళ స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు త్వరలో వెలుగుబందలో పట్టాలు ఇవ్వడానికి ఉన్న అడ్డంకులు తొలగించి చట్టబద్ధత కల్పించి లబ్ధిదారులకు అందచేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం నేడు మూడు లక్షలకు పైగా గృహాలు లబ్ధిదారులకు అందచేస్తోందని చెప్పారు. అర్బన్లో రెండు సెంట్లు, రూరల్ ప్రాంతంలో మూడు సెంట్ల స్థలం లబ్ధిదారులకు ఇస్తారని ఆయన తెలిపారు. అలాగే నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ కాలేజీల పై

# జగన్ మొసలి కన్నీళ్లు

**రెండేళ్లలోనే 1750 మెడికల్ సీట్లు లభ్యం**

**ఫీజులు, రిజర్వేషన్లకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయి - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మెడికల్ కాలేజీలపై జగన్ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇందులో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 110 సీట్లు పేద, మధ్య తరగతి విద్యార్థులకు అదనంగా పెరుగుతాయని పేర్కొన్నారు. అలాగే రెండేళ్లలోనే పది మెడికల్ కాలేజీల నిర్మాణాలు, వైద్య సిబ్బంది నియామకాలు పూర్తి అయి 1750 మెడికల్ సీట్లు మన రాష్ట్ర విద్యార్థులు త్వరగా పొందుతారని, జగన్ చేసినట్టు చేస్తే ఈ 1750 సీట్లు పొందాలంటే 15 ఏళ్లు ఎదురు చూడాలన్నారు. పీపీపీ విధానంలో నిర్మించే ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్య సేవలు పేదలు పొందుతారని, రిజర్వేషన్లు, ఫీజులకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయి. 1995 - 2004 మధ్య చంద్రబాబు ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవిన్యూ డివిజన్ కొక ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించారు. అందువల్లనే నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో 18, ప్రైవేట్ రంగంలో 18, మొత్తం 36 మెడికల్ కాలేజీలు మన రాష్ట్రంలో నడుస్తున్నవి. దీనివల్ల రాష్ట్రంలో పేద విద్యార్థులు ఎక్కువమంది డాక్టర్లు కాగలిగారని వివరించారు. రాష్ట్రంలో వైద్యుల కొరత ఎక్కువ కాకుండా ఉండేందుకు దోహదపడింది. కేవలం ప్రభుత్వంపైనే ఆధారపడితే వైద్యుల కొరత తీవ్రంగా ఉండేది. అలాగే నేడు ప్రతి నలుగురు ఎన్ఆర్ఐలలో ఒకరు తెలుగువారు ఉన్నారంటే అందుకు కారణం ఆనాడు చంద్రబాబు అమలు చేసిన హైబ్రిడ్ విధానమే కారణమని తెలిపారు.

**మెడికల్ కాలేజీలపై జగన్ మొసలి కన్నీళ్లు :**

జగన్ విధానం రెంటికీ చెడ్డ రేవడిగా ఉందని, 2014-19 మధ్య చంద్రబాబు పాలనలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 15శాతం కేంద్ర కోటా పోగా మిగిలిన అన్ని మెడికల్ సీట్లు ప్రభుత్వ(కన్వీనర్) కోటా లోనే ఉండేవని, రూ.10వేల ఫీజు చెల్లిస్తే సరిపోయేదని, ఈ విధానాన్ని జగన్ మారుస్తూ జీఓ 107,108,133 విడుదల చేసి 50శాతం మెడికల్ సీట్లు ప్రైవేటుకు కేటాయించారని, ఫీజులు కూడా భారీగా పెంచారని, సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరికి రూ.12 లక్షలకు పెంచారని, ఎన్నారై కేటగిరి ఫీజు రూ. 20 లక్షలకు పెంచారని, ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సగం సీట్లు ప్రైవేటుకు కేటాయించింది జగన్ ప్రభుత్వమేనని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొత్తగా చేసింది ఏమీలేదని, మెడికల్ కాలేజీల సీట్లు ప్రైవేటీకరించిన జగన్ నేడు కార్చేది మొసలి కన్నీరు మాత్రమేనని, జగన్ విధానంలో 50శాతం సీట్లు ప్రైవేటుకు పోవడమే కాక మరో 15 శాతం సీట్లు కేంద్ర కోటాలో ఇతర రాష్ట్రాలకు పోతాంయని ఈ విధంగా రెంటికి చెడ్డ రేవడి చేశారని మండిపడ్డారు. పీపీపీ విధానంలో కేంద్ర కోటాలో 15 శాతం ఇతర రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పనిలేదన్నారు. 10 మెడికల్ కాలేజీల్లో అదనంగా మన రాష్ట్ర విద్యార్థులకు ప్రభుత్వ కోటాలో అదనంగా 110 సీట్ల తోపాటు ప్రైవేటు కోటాలో మరో 110 సీట్లు మొత్తం 220 సీట్లు పెరుగుతాయన్నారు. మెడికల్ సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు పెరగడం ముఖ్యంగాని ఎవరు నిర్వహణ చేస్తారనేది ముఖ్యం కాదన్నారు. పీపీపీ విధానంలో కూడా 50 శాతం మెడికల్ సీట్లు ప్రభుత్వ(కన్వీనర్)కోటా లోనే ఉంటాయని, జగన్ ప్రైవేటుకు కేటాయించిన సీట్లే పీపీపీ విధానంలో ప్రమోటర్ భర్తీ చేస్తారని, పీపీపీ కాలేజీల యాజమాన్య హక్కులున్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉంటాయని, రిజర్వేషన్లకు ప్రభుత్వ నిబంధనలే అమలు జరుగుతాయని, 33 ఏళ్ల తర్వాత వాటి నిర్వహణకూడా ప్రభుత్వ స్వాధీనమవుతుందని వివరించారు. కరెంట్ కోతలు నివారించుటకు గతంలో పీపీపీ విధానంలో జేగురుపాడు విద్యుత్ ప్లాంట్ ను నిర్మించడమైందని, నేడు 33 ఏళ్లు పూర్తి అయినందున అది తిరిగి ప్రభుత్వ స్వాధీనమైందని గుర్తు చేశారు. జగన్ పాలనలో గంగవరం పోర్టును ప్రైవేట్ వారికి అమ్మి వేశారని, విశాఖ స్టీలు ప్లాంటు భూములు అమ్మి వేయమని కేంద్రానికి జగన్ సలహా ఇచ్చారని, మెడికల్ సీట్లు ప్రైవేటీకరించింది కూడా జగనేనని తెలిపారు. ఇప్పుడు జగన్ కారుస్తున్నది మొసలి కన్నీళ్లు మాత్రమేనని తెలిపారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర నిధులు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని జగన్ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రూ.8,480కోట్లు ఖర్చు చేస్తేనే అవి పూర్తి అయి ఉండేవి. కానీ ఐదేళ్ల పాలనలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.1550 కోట్లు మాత్రమే. ఇందులో ఒక రూపాయి కూడా రాష్ట్ర నిధులు జగన్ ఖర్చు చేయలేదు. ఖర్చు చేసిన రూ.1550 కోట్లు పూర్తిగా కేంద్ర నిధులే. పీజీ మెడికల్ సీట్ల కోసం కేంద్రం ఇచ్చిన 700 కోట్లు కూడా దారి మళ్లించి స్పెషలిస్టు వైద్య విద్యకు నష్టం చేశారు. ఐదేళ్ల పాలనలో 18 శాతం మాత్రమే మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. ఈ వాస్తవానికి విరుద్ధంగా 17 కాలేజీలు నిర్మించినట్లుగా అబద్ధాలు చెబుతున్నారు. క్లాసులు ప్రారంభమైన 5 కాలేజీల్లో కూడా అరకొర సౌకర్యాలే కల్పించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై జగన్ అభివృద్ధి.. సంక్షేమ పథకాలకు కోత పెట్టి మెడికల్ కాలేజీలు నిర్మించాలా..? అని ప్రశ్నించారు.

**జగన్ పాలనలో వైద్య ప్రమాణాలు 10 వ స్థానానికి దిగజారింది నిజం కాదా? :**

నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం వైద్య, ఆరోగ్య ప్రమాణాల్లో చంద్రబాబు పాలన (2014 -19) లో 4 వ స్థానంలో ఉన్న ఏపీని, జగన్ పాలన (2019-2024)లో 10 వ స్థానానికి దిగ జార్చింది నిజమని ఆ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. ఆరోగ్య సేవలు గొప్పగా అందించాననే జగన్ మాటలు శుద్ధ అబద్దాలు మాత్రమేనని, విషపూరిత మద్యం ప్రభుత్వ షాపుల ద్వారా సరఫరా చేసి 35 లక్షల మంది పేదల ఆరోగ్యాలు పాడుచేశారని మండిపడ్డారు. వారి లివర్, కిడ్నీలు, మెదడు దెబ్బతిని సుమారు 30 వేల మంది మరణించారని పేర్కొన్నారు. జగన్ పాలనలో సరఫరా చేసిన మద్యంలో విషపూరిత కెమికల్స్ ఉన్నాయని చెన్నై, బెంగుళూరు, చివరకు అమెరికా ల్యాబ్స్ కూడా స్పష్టం చేశాయన్నారు. వీటిపై జగన్ ప్రభుత్వం తగు తనిఖీలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. నేడు కూటమి ప్రభుత్వంలో కల్తీ మద్యంపై ఒకటి, రెండుచోట్ల ఆరోపణలు వస్తే వెంటనే బాధ్యులపై కేసులు నమోదు చేసి, వారిని అరెస్టు చేయడమైంది. నాణ్యత పరీక్షల కోసం ఎక్సైజ్ సురక్ష యాప్ ను వినియోగదారులకు అందించడమైందని, నాణ్యతాప్రమాణాల కోసం 13 రకాల పరీక్షలు చేస్తున్నారని, ఇలా జగన్ ప్రభుత్వం ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. కల్తీ మద్యానికి జంగారెడ్డిగూడెంలో 27 మంది పేదల ప్రాణాలు పోయారని, బాధ్యులపై చర్యలు తీసుకోకపోగా సమర్థించారని మండిపడ్డారు.

# జీవో42 క్యాంపస్ విద్యా సంస్థకు చెందుతుంది

- హితకారిణి సమాజం కందుకూరి వీరేశలింగం ఆశయాలను కాపాడాలి
- మేనేజ్మెంట్ హాస్టల్ కళాశాలది కాదు.. హితకారిని సమాజానిది..
- విద్యార్థులు కళాశాల గేటువద్ద బైఠాయింపు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీకందుకూరి రాజ్యలక్ష్మి కళాశాల లోపల ఉన్నటువంటి స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ కళాశాలది కాదంటూ హితకారిని సమాజంది అంటూ బుధవారం మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేసే సమయంలో అక్కడ ఉన్న సిబ్బందిని హితకారిని సమాజం కరస్పాండెంట్, ట్రస్ట్ బోర్డు సభ్యులు కలిసి భయాందోళనకు గురిచేశారు. ఈ హాస్టల్ని మీరు ఎలా రన్ చేస్తున్నారని, వెంటనే మాకు అప్పజెప్పాలని అక్కడ సిబ్బంది మీద అరిచారు. భోజనం సమయం కావడంతో విద్యార్థులు భయాందోళన గురయ్యారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి సమాచారం తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వెళ్లి అడగగా హితకారిణి సమాజం కరస్పాండెంట్ మీరు రౌడీలు, గుండాలు అంటూ దుర్భాషలాడారు. వెంటనే హాస్టల్ విద్యార్థులు హాస్టల్ మెయిన్ గేట్ వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి హితకారిణి సమాజం నుండి వచ్చిన వారిని బయటకు వెళ్లిపోవాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి ఎన్. రాజా మాట్లాడుతూ రాజమండ్రి నగరంలో ఉన్నటువంటి శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల 2023 సంవత్సరంలో ఎస్.ఎఫ్.ఐ పోరాట ఫలితంగా జీవో నెంబర్ 42 ప్రకారం ప్రభుత్వపరం అయింది. జీవో లో మొత్తం క్యాంపస్ విద్యాసంస్థకు చెందుతుందని స్పష్టంగా రాసి ఉందని హితకారిని సమాజం ట్రస్ట్ వాళ్ళకి చెప్పారు. విద్యాసంస్థ ప్రభుత్వ విద్యా సంస్థగా మారి రెండు సంవత్సరాలు పూర్తయిన తరువాత కూడా ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదని అన్నారు. జీవో 42 ప్రకారం మొత్తం క్యాంపస్ ప్రభుత్వ పరమైన హాస్టల్ మాది అంటూ హితకారిణి సమాజం కరస్పాండెంట్ మరియు ట్రస్ట్ బోర్డ్ సభ్యులకు అనడం సరికాదన్నారు. మాట్లాడడానికి వచ్చిన విద్యార్థి సంఘ నాయకులపై దురుసుగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ సభ్యులు కె. జ్యోతి, లహరి, సౌమ్య, కార్తిక్, హేమంత్, చైతన్య. ఎస్.ఎఫ్.ఐ నాయకులు తేజ, మౌళి, జోసెఫ్, సంతోష్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ పక్క ఇళ్లను ప్రారంభించిన

# చింతూరు టిడిపి మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్




**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు మండలం చదలవాడ గ్రామ పంచాయితీ ఎర్రగుంటల పాలెం గ్రామానికి ప్రధానమంత్రి జన్మన్ పక్క గృహాల పథకం ద్వారా కొండ రెడ్లకు మంజూరైన గృహాలను బుధవారం టిడిపి మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ ప్రారంభిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్, ఏపీఓ రామ తులసి, ఎంపీడీవో శ్రీనివాస్ దొర, హౌసింగ్ ఏఈ అరవింద్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సింహాద్రి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, మాజీ సర్పంచ్ సోడి శ్రీను, నాయకులు ఎండి జహంగీర్, పి. సాల్మన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలు పటిష్టంగా అమలు చేయండి

అక్రమ కట్టడాలు తొలగించండి

సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన ఎమ్మార్వో శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోండి


పలు సమస్యలపై చింతూరు ఐటిడిపిఓకు వినతి



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు ఐటీడీఏలోనీ పిజిఆర్ఎస్ నందు పలు సమస్యలకొరకు ఐటిడీపీఓకు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా పిఓకు తెలియజేస్తూ చింతూరు డివిజన్ పరిధిలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, చింతూరు మండలాల్లో 396 అక్రమ కట్టడాలను గుర్తుంచి కూడా వాటిని తొలగించడం లేదని తక్షణమే వాటన్నిటి తొలగించాలని కోరారు. అదేవిధంగా 1/70 ఉల్లంఘించి బహుళ అంతస్తులు భవనాలు కడుతున్న వారిపై ఎల్టిఆర్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు అందించారు, నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న నాన్ ట్రైబల్స్ కు విద్యుత్ మీటర్లు జారీ చేయవద్దు అని, నాన్ ట్రైబల్స్ కు గతంలో జారీచేసిన విద్యుత్ మీటర్లు తొలగించాలని ఆయన కోరారు. ఎటపాక మండలంలోని గన్నవరం, గౌరీదేవి పేట, నెల్లిపాక, యట్లపాక, కన్నాయిగూడెం, కూనవరం మండలంలోని, పెద్దార్కుర్, కూటూరు, విఆర్ పురం మండలంలో పెద్దమట్టపల్లి చింతూరు మండలంలో ఏడుగురాళ్లపల్లి మొత్తం తొమ్మిది సచివాలయలకు సంబంధించిన డిజిటల్ అసిస్టెంట్లు డిప్యూటేషన్పై చింతూరు ఐటీడీఏ ప్రాంగణంలోని ఆర్ అండ్ ఆర్ సెక్టర్లో పనిచేస్తున్నారని దీని మూలాన ఆయా సచివాలయ పరిధిలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే డిజిటల్ అసిస్టెంట్లను వారి సచివాలయాలకు పంపించాలని కోరడమైనది. అలాగే సెప్టెంబర్ 24న కూనవరం ఎమ్మార్వో కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ప్రకారం అక్రమ కట్టడాలు జాబితా ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేసి ఉండగా అప్పుడు డీటీ కం ఎమ్మార్వోగా పని చేస్తున్నటువంటి, ప్రస్తుత ఎటపాక ఎమ్మార్వో శ్రీనివాసరావు సమాచార హక్కు చట్టని ఉల్లంఘించి ఉద్దేశపూర్వకంగా సమాచారం ఇవ్వలేదని ఆయనపై సమాచార హక్కు చట్టం నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని పిఓ గారిని కోరడమైనది. చింతూరు సెంటర్లోని జూబ్లీ పార్కుగా పిలవబడి ఫారెస్ట్ శాఖ భూమి నాట్ ట్రైబల్స్ ఆక్రమించుకొని స్థిర నివాసాలు వ్యాపార దుకాణాలు నిర్వహిస్తున్నారని, దీనిపై ఫారెస్ట్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని తెలియజేయడం జరిగింది. ఫిర్యాదులు స్వీకరించిన ప్రాజెక్ట్ అధికారి వారు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దరఖాస్తులను బదిలీ చేయడం జరిగిందని ఆయన పత్రిక పరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మోతుగూడెం అయ్యప్ప స్వాముల కుటీరానికి లక్ష రూపాయలు విరాళం

మానవత్వం చాటుతున్న చింతూరు టిడిపి మండల అధ్యక్షులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు మండలం మోతుగూడెం గ్రామంలో అయ్యప్ప స్వాముల కుటీరానికి నిర్మాణ ఖర్చులకు గాను భక్తులు ఇటీవల జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ సహాయం కోరగా లక్ష రూపాయలు కుటీర నిర్మాణానికి తన వంతు సహాయంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. హామీ ఇచ్చిన రెండు రోజుల్లోనే బుధవారంనాడు అయ్యప్ప స్వామి భక్తులకు జెకెసి ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ఎండి జహంగీర్, పి. సాల్మన్ రాజు, ట్రస్ట్ సభ్యులు జావేద్, పాల్గొన్నారు.

## అమలాపురంలో ఘనంగా

# రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం

దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర కీలకం

ఏక్తాదీవస్గా ఆయన జన్మదినం జరుపుకోవడం ఆనవాయితీ : అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ బాలయోగి




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పాలు సంస్థానాలుగా, విడి,విడిగా ఉన్నా భారతదేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అత్యంత కీలకమైందని, ఆయనకు గౌరవాన్నిస్తూ, ఆయన పుట్టిన రోజును జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి అన్నారు. బుధవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రన్ ఫర్ యూనిటీ ర్యాలీని అమలాపురం ఎస్.కే.బి.ఆర్ కళాశాల నుండి గడియారపు స్తంభం వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థిని, విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు హరీష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం దేశవ్యాప్తంగా సంఘబలాన్ని, ప్రదానం చేయడానికీ, ఆయన అందించిన ఐక్యతా పరంపరను యాదృశ్చికంగా స్మరించుకునేందుకు నిర్వహించబడుతుందని అన్నారు. రన్ ఫర్ యూనిటీ పోటీ సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి, రాష్ట్రీయ ఏక్తాదివాస్గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దేశ ఐక్యత, సమైక్యత కోసం ప్రజలకు శాంతి సందేశం ఇవ్వడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. కొన్ని సార్లు ప్రత్యేక కారణాల వల్ల తేదీ మారవచ్చునన్నారు. దేశ ఐక్యతా అఖండత పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ భారతదేశాన్ని 500కి పైగా దేశిక సంస్థానాల సమ్మేళనంతో ఐక్య భారతంగా నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఆయన సేవను స్మరించుకుంటూ రన్ ఫర్ యూనిటీ ద్వారా మనందరం ఐక్యతకు, సమైక్యతకు అంకితమవుదామనే సందేశాన్ని ఇచ్చారన్నారు. జిల్లా కేంద్ర మైన అమలాపురంలో పోలీస్ ఇతర ప్రభుత్వ విభాగాల ఆధ్వర్యంలో యూనిటీ ఫర్ రన్, జ్ఞాపికా ర్యాలీ, నిర్వహించడం జరగగా, సర్దార్ వల్ల భాయి పటేల్ ఐక్యతా గొప్పతనాన్ని, దేశ సమైక్యతకు తీసుకున్న ప్రతిజ్ఞను రన్ ఫర్ యూనిటీ ద్వారా ప్రతిధ్వనించాలన్నారు. అక్టోబర్ 31న భారత దేశంలో జాతీయ ఐక్యతా దినోత్సవం రాష్ట్రీయ ఏక్తాదివస్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్, నాయకులు సిహెచ్ గణేష్, మోకా సుబ్బారావు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులు అనేక బాధలు

## రోగులు సమస్యలపై పోరాటం చేయండి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే ఆమరణ దీక్ష చేస్తానని ఈ విషయంలో వైసిపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ధ్వజమెత్తారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ టి.కె విశ్వేశ్వర రెడ్డి. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సత్యనారాయణను కలిసి కాంగ్రెస్ శ్రేణులు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా హాస్పిటల్ లో పేదలకు ఎదురౌతున్న సమస్యలను దృష్టిలో పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ టి కె విశ్వేశ్వర రెడ్డి ఆసుపత్రి వద్ద మాట్లాడుతూ రాజమండ్రి మెడికల్ కాలేజీ ఇప్పటికే ప్రారంభమైందని ఇది తిరిగి ప్రైవేట్ చేయడం జరగదని కానీ రాజమండ్రి సిటీ వైసిపి ఈ అంశంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా ప్రచారం చేస్తుందని ఇది అంతా గమనించాలని కోరారు. రాజమండ్రి సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులు అనేక బాధలు పడుతున్నారని వారి సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ రాజమండ్రి సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పట్నాల శ్రీనివాస్ , నిడదవోలు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మేడవరపు భద్రం దొర, కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్, కాంగ్రెస్ నేతలు బెజవాడ రంగారావు, దేవత సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులను పీపీపీ పద్ధతిలో

# పప్పు బెల్లంలా పంచేస్తున్నారు...

ప్రజావ్యతిరేక పాలనను ప్రజలే నిలదీయాలి - కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ తోట, జక్కంపూడి విజయలక్ష్మి



**కేశవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కూటమి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు నిలదీయాలని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్, మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మండపేట మండలం కేశవరం గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి సభార్డినేటర్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి లు హాజరయ్యారు. ప్రజల సంతకాలు సేకరించారు. ప్రభుత్వ ఆస్తులను పప్పు-బెల్లంల కూటమి ప్రభుత్వం అమ్మకాలు చేయడం దురదృష్టకరమని జక్కంపూడి విజయలక్ష్మి తీవ్రంగా ఖండించారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మరో 17 కాలేజీలు ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఐదు కాలేజీలు ఇప్పటికే పూర్తి అయ్యాయన్నారు. మిగతావి త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మెడికల్ కాలేజీలన్నింటినీ పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్) పద్ధతిలో తమ కార్పొరేట్ భాగస్వాములకు అప్పగించి, పేద ప్రజల విద్య-వైద్యంపై దెబ్బ తీస్తున్నారని విజయలక్ష్మి ఆరోపించారు. ఇప్పటికైనా వారి విధానాలకు వ్యతిరేక చర్యలు చేయకపోతే రాష్ట్ర ప్రజలు నష్టపోతారని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏవీ పూర్తిస్థాయిలో నిర్వహించలేదని, కూటమీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆడవారిపై అత్యాచారాలు, మానభంగాలు పెరిగిపోయాయని ఆమె ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ 2019లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడిన పాలనా కాలంలో ప్రకృతి వైపరీత్యంగా సంభవించిన కరోనా మహమ్మారిని దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్ విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి ఈ 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిన ఘనత జగన్కే చెందుతుందని పేర్కొన్నారు. వీటి నిర్మాణానికి సుమారు 8 వేల కోట్ల రూపాయలు నిధులను ప్రత్యేక బ్యాంకుల ద్వారా ఏర్పాటు చేశారని తెలిపారు. గత నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలు తీసుకువచ్చిన దాఖలాలు ఏవి ఉన్నాయని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రానికి సుమారు మూడు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ వెచ్చించినప్పుడు, కొద్దిపాటి మొత్తంతో ఈ కాలేజీలను వినియోగానికి తీసుకొచ్చి ప్రభుత్వ ఆస్తిగా మిగిల్చాలని తోట సూచించారు. చంద్రబాబు నాయుడు విధానాల ద్వారా ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ వ్యక్తుల చేతులకు అప్పగించే ఆలోచన చేస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, కోటి సంతకాల ద్వారా గవర్నర్కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై అవగాహన పెరిగిందని, వైసీపీ ఉద్యమం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, గ్రామ సర్పంచ్ పెద్దపాటి సత్యనారాయణ, జిల్లా వైసిపి పార్టీ ఉపాధ్యక్షులు దూలం వెంకన్నబాబు, మండల వైసిపి కన్వీనర్ అడబాల బాబ్జీ, అన్నందేవుల కృష్ణారావు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, ఉండమట్ల శ్రీశ్రీ, అల్లంపల్లి కిషోర్, దేవు నాయుడు, పెద్దపాటి ఉమామహేశ్వరరావు, సలాది శివ, కుడిపూడి రాంబాబు, ముక్కపాటి శ్రీను, అద్దంకి వెంకటరమణ, కొప్పిరెడ్డి ప్రసాద్, అబ్బిరెడ్డి వీర్రాజు, తుపాకుల ప్రసన్న కుమార్, యడ్ల రవి, పలుకూరి వెంకన్న బాబు, కొప్పిరెడ్డి ప్రసాద్, నియోజకవర్గం మహిళా విభాగ కార్యదర్శి మేడిశెట్టి సత్యవేణి, పలివెల సుధాకర్ , బందేల సాయిరాం, కౌన్సిలర్స్ మండపల్లి రవి కుమార్, ఎర్రగుంట అయ్యప్ప అన్ని గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖలో మూడు రోజుల పండుగ...

## ఎప్పుడు, ఎక్కడ, ఏం జరుగుతుందో తెలుసా?



సదస్సు రెండో రోజు శనివారం... ఉదయం బ్లూమ్‌బెర్గ్ మీడియా ఇంటరాక్షన్‌లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ 'సి.ఐ.ఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025' కోసం విశాఖ సన్నద్ధమైంది. రెండు రోజుల ఈ సదస్సు ను విజయ వంతం అయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తునారు. 'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే సందేశాన్ని ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలనే భావనతో పనిచేస్తున్నారు. శుక్రవారం ప్రారంభమయ్యే ఈ సదస్సు కోసం సీఎం రెండు రోజులు ముందుగానే విశాఖ చేరుకున్నారు. బుధవారం నుంచి శనివారం వరకు మొత్తం నాలుగు రోజుల పాటు రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖలోనే సీఎం ఉండనున్నారు. పెట్టుబడిదారులతో భేటీ అవుతారని ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. ఈ సదస్సు ద్వారా గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని, విశాఖపట్నాన్ని భారత తూర్పు తీరంలో గ్లోబల్ ట్రేడ్ గేట్‌వే గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఇక సదస్సు కోసం విశాఖ ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేశారు. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ -ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్-2047' థీమ్‌తో ఈ సదస్సు జరగనుంది. వందకి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొంటున్నారు. సుమారు 30 అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. సదస్సు సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సీఐఐ సదస్సు నిమిత్తం బుధవారం ముఖ్యమంత్రి విశాఖ చేరుకున్నారు. భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణితో సమావేశమయ్యారు.

నవంబర్ 13, గురువారం విశాఖలోని నొవటెల్‌లో 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ - ఇండియా % యూరప్ కో ఆపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్' అనే అంశంపై జరిగే ఇండియా-యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ముఖ్య భేటీలు ఉన్నాయి. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్, రెన్యూ పవర్, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, మురుగప్ప గ్రూప్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఇంజినీర్స్ ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చిస్తారు. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 'స్పెషల్ మీటింగ్ ఆఫ్ సీఐఐ నేషనల్ కౌన్సిల్'కు హాజరవుతారు.

నవంబర్ 14, శుక్రవారం 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు. ఏపీ పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిధులు దీనికి హాజరు కానున్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రెడ్' సెషన్ జరగనుంది. మధ్యాహ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫీషియల్ ఇంటిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం చేసుకోనుంది. సాయంత్రం రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే 'రీ ఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం పాల్గొంటారు. సంజీవ్ గోయింకా గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమై అనంతరం విశాఖలో లులు గ్రూప్ నిర్మించే నూతన మాల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు, ఆహ్వానితుల గౌరవార్ధం సీఎం విందు ఏర్పాటు చేశారు.

నవంబర్ 15, శనివారం సదస్సు రెండో రోజు శనివారం... ఉదయం బ్లూమ్‌బెర్గ్ మీడియా ఇంటరాక్షన్‌లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. బహ్రెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రంటియర్ టెక్నాలజీస్'ను ప్రారంభిస్తారు. అనంతరం గూగుల్ సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఎంవోయూల మార్పిడి కార్యక్రమం నిర్వహించనున్నారు. సదస్సు చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహిస్తారు. భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు.

**రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం :**


సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే సింగపూర్, యూఏఈ, యూకే వంటి దేశాల్లో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రులు రోడ్ షోలు, పర్యటనలు నిర్వహించారు.



### మదనపల్లిలో కిడ్నీ రాకెట్..

# యమున మరణం వెనుక ఉన్న దారుణ కుట్ర బయటికొచ్చింది..!

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె పట్టణం ప్రస్తుతం ఒక దారుణమైన కిడ్నీ రాకెట్ వ్యవహారంతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిని కేంద్రంగా చేసుకుని కిడ్నీ మార్పిడి పేరుతో అక్రమ దందా నడుపుతున్న ముఠా గుట్టు రట్టయింది. ఈ సంచలన వ్యవహారం ఓ మహిళ మృతి చెందడంతో వెలుగులోకి వచ్చి, రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. లిమహిళ మృతితో బయటపడిన దారుణ రహస్యం. ఈ కిడ్నీ రాకెట్‌లో భాగంగా విశాఖపట్నానికి చెందిన యమున అనే మహిళ ప్రాణాలు కోల్పోవడంతోనే ఈ కుంభకోణం బహిర్గతమైంది. విశాఖకు చెందిన సూరిబాబు భార్య యమునను బ్రోకర్లు సంప్రదించారు. కిడ్నీ దానం చేస్తే రూ.8 లక్షలు ఇస్తామని డబ్బు ఆశ చూపడంతో ఆమె ఒప్పందానికి అంగీకరించింది. ఈ ఒప్పందం ప్రకారం.. యమునను మదనపల్లెలోని గ్లోబల్ ఆస్పత్రికి తీసుకువచ్చి, ఈ నెల 9న ఆపరేషన్ నిర్వహించారు. అయితే ఆపరేషన్ సమయంలో యమునకు మూర్ఛ వచ్చి, పరిస్థితి విషమించడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మృతదేహాన్ని దాచేందుకు కుట్ర యమున మరణించాక ఆస్పత్రి నిర్వాహకులు ఈ విషయం బయటకు రాకుండా దారుణంగా ప్రయత్నించారు. మృతదేహాన్ని అంబులెన్స్‌లో తిరుపతి మీదుగా విశాఖపట్నానికి తరలించి కేసును కప్పిపుచ్చాలని ప్రయత్నించారు. అయితే మృతురాలి భర్త సూరిబాబుకు అనుమానం రావడంతో ఆయన తిరుపతి వద్ద నుంచే వెంటనే 112కి ఫిర్యాదు చేయడంతో పోలీసుల దృష్టి ఈ వ్యవహారంపై పడింది. పోలీసుల దర్యాప్తు, అరెస్టులు తిరుపతి పోలీసుల సమాచారం మేరకు రంగంలోకి దిగిన మదనపల్లి టూ టౌన్ పోలీసులు గ్లోబల్ ఆస్పత్రిపై దాడి చేశారు. ఈ కేసులో ప్రధానంగా మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లను అదుపులోకి తీసుకున్నారు. అదనంగా వైజాగ్‌కు చెందిన కిడ్నీ రాకెట్ ముఠాలోని ముగ్గురు బ్రోకర్లు సత్య, పద్మ, వెంకటేశ్వర్లను కూడా పోలీసులు అరెస్టు చేశారు.



లివివాదంలోకి డాక్టర్ శాశ్వతి పేరు పోలీసుల దర్యాప్తులో గ్లోబల్ ఆస్పత్రి నిర్వాహకురాలు డాక్టర్ శాశ్వతి పేరు ప్రధానంగా బయటపడింది. ఈమె అన్నమయ్య జిల్లాకు చెందిన డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఆంజనేయుల కోడలు అని పోలీసులు గుర్తించారు. డాక్టర్ శాశ్వతి ధనవంతులైన డయాలసిస్ రోగులను లక్ష్యంగా చేసుకుని వారికి కొత్త కిడ్నీ మార్పిడి చేస్తామని నమ్మబలికి ఈ అక్రమ దందా నడిపినట్లుగా ప్రాథమికంగా అనుమానం వ్యక్తమవుతోంది.

**రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన నెట్‌వర్క్**

అందరూ వరి వేస్తే తినేవాళ్లు లేరు.. చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు

ఇక తాజా అధ్యయనాల ప్రకారం మన దేశంలో ఇటీవల డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుమారు 10.1 కోట్ల మంది భారతీయులు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని ఓ అంచనా.

వరి పంటపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభలో ప్రసంగించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడిన చంద్రబాబు నీళ్లు ఉన్నాయని అందరూ వరి వేస్తే తినేవాళ్లు ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇప్పుడు అందరికీ డయాబెటిస్ వస్తుంది. ఎవరూ అన్నం తినడం లేదు. ప్రజలు ఎలాంటి తిండి తింటారో.. రైతులు దాన్ని ఉత్పత్తి చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రజలను మనం ఫోర్స్ చేయలేం.. మీరే తెలివిగా ఉండాలని రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన నవ జనార్ధన స్వామి ఆలయాల్లో ఒకటైన శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామి ఆలయానికి ఈరోజు భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం విశిష్టతను పురస్కరించుకుని చిత్తూరు జిల్లా మదనపల్లి, ప్రకాశం జిల్లా, గిద్దలూరు, విజయవాడ, తణుకు ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారాణల మధ్య భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా భక్తులు ఆలయ విశిష్టతను స్థానిక కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రాచీన చరిత్ర కలిగి నారద మహామునిచే ప్రతిష్టించబడ్డ ఈదేవాలయ గొప్పతనాన్ని ప్రసార మాధ్యమాల్లో తెలుసుకున్నామని మహిళలు వ్యాఖ్యానించారు. స్వయంభుగా వెలసిన జనార్ధన్వామిని దర్శించుకోవడం ఆనందంగా భావిస్తున్నానని భక్తులు తెలిపారు.

### మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్

# నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పుర పాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. మండపేట పురపాలక సంఘం లో స్టాండింగ్ కౌన్సిలుగా 1 జనవరి 2026 నుంచి 31 డిసెంబర్ 2028 వరకు మూడేళ్లు పనిచేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ పురపాలక సంఘ చట్టం 1965, జి.ఓ.ఎం.ఎస్.నెం.706, ఏం ఏ అండ్ యూ డి తేదీ 03-08-1968 లోని నిబంధనలకు అనుగుణంగా షరతుల మేరకు స్థానిక బార్ అసోసియేషన్ సభ్యుల నుండి ధరఖాస్తులు కోరారు. ధరఖాస్తులు ఈ నెల 22 లోగా మండపేట పురపాలక సంఘ కార్యాలయనికి అందజేయలన్నారు. ధరఖాస్తుదారు బార్ అసోసియేషన్ లో 7 సంవత్సరాలు మించి సభ్యత్వం కలిగియుండాలన్నారు. ధరఖాస్తుదారుకు 60 సంవత్సరాలు మించి వయస్సు ఉండరాదనీ చెప్పారు.ధరఖాస్తుపై ధరఖాస్తుదారుని సభ్యత్వాన్ని బార్ అసోసియేషన్ ధృవీకరించి ఉండాలని పేర్కొన్నారు. ధరఖాస్తులో వ్యక్తిగత, వృత్తి, అనుభవం కు చెందిన వివరాలు ఉండాలన్నారు. పుట్టిన తేదీ విద్యార్హతల పత్రాలు నకళ్లు జత పర్చాలని కోరారు.

### గ్రామంలో పారిశుద్ధ్య పనులను

# పరిశీలించిన వుండవిల్లి

## సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా నిలిపేందుకు కృషి చేయాలని పిలుపు




**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తూ, సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా రాయవరం ను నిలపాలని గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వుండవిల్లి రాంబాబు సూచించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలోని దళిత వాడలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను సచివాలయం 2 సెక్రటరీ వెంకటలక్ష్మి తో కలిసి తెదేపా సీనియర్ నాయకులు వుండవిల్లి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల పనితీరును కొనియాడారు. రాయవరం గ్రామాన్ని సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా నిలిపేందుకు కృషి చేయాలని అధికారులు,పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. అనంతరం గ్రామంలో పలు చోట్ల జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

# విస్సాపురంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ వైసీపీ శ్రేణులు సమక్షంలో కార్యక్రమం



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను నిర్మించి, వైద్య విద్య ను విద్యార్థులకు దగ్గర చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ పేరుతో వైద్య విద్యను పేద,మధ్య తరగతి ప్రజలకు దూరం చేస్తుందని ఎటపాక మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు (పెద్దోడు) పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం, విస్సాపురం గ్రామంలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాశనం మండలి సభ్యులు అనంత బాబు రంపచోడవరం నియోజకవర్గ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి పిలుపుమేరకు కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలుపుతూ గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను నిర్మిస్తే ఈరోజు కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని ప్రైవేటీకరణ చేసే కుట్రలు చేస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, దామెర్ల రేవతి, గుడిమెల్ల నాగలక్ష్మి, శీలం నాగేశ్వరరావు, ఆకుల దయాకర్, దారా రమేష్, తెల్లం నవీన్, కురుసం రాజశేఖర్, తెల్లం చిన్న నారాయణ, కొమరం రాము, ఊయిక ప్రసాద్, కొమరం సుధాకర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అందరూ వరి వేస్తే తినేవాళ్లు లేరు.. చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు..

ఇక తాజా అధ్యయనాల ప్రకారం మన దేశంలో ఇటీవల డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుమారు 10.1 కోట్ల మంది భారతీయులు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని ఓ అంచనా. వరి పంటపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభలో ప్రసంగించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడిన చంద్రబాబు నీళు ఉన్నాయని అందరూ వరి వేస్తే తినేవాళ్లు ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇప్పుడు అందరికీ డయాబెటిస్ వస్తుంది. ఎవరూ అన్నం తినడం లేదు. ప్రజలు ఎలాంటి తిండి తింటారో.. రైతులు దాన్ని ఉత్పత్తి చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రజలను మనం ఫోర్స్ చేయలేం.. మీరే తెలివిగా ఉండాలని రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. డయాబెటిస్ ఉన్న వారు ఇప్పుడు ఎక్కువగా కూరగాయలు, మాంసం, కోడిగుడ్లు తింటున్నట్లు చంద్రబాబు తెలిపారు. రైతులను ఉద్దేశించి సీఎం చేసిన ఈ వ్యాఖ్యలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇటీవల కాలంలో డయాబెటిస్ రోగులు ఎక్కువ అవుతున్నారు. తెల్ల బియ్యంతో తయారు చేసిన అన్నంలో కార్బోహైడ్రేట్స్ (పిండి పదార్థాలు) అధికంగా ఉంటాయి. దీనివల్ల షుగర్ వ్యాధి ఎక్కువ అవుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పిండిపదార్థాల వల్ల గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అంటే ఆహారం తిన్న తర్వాత అది రక్తంలో చక్కెర స్థాయి చెప్పే కొలమానం. తెల్ల బియ్యం జిఐ విలువ అధికంగా ఉండటం వలన, తిన్న వెంటనే అది త్వరగా గ్లూకోజ్‌గా మారి రక్తంలోకి విడుదల అవుతోంది. ఇది డయాబెటిస్ పెరిగేందుకు కారణమవుతోందని అంటున్నారు. ఈ కారణం వల్ల ఎక్కువ మంది అన్నం తినేందుకు ఇష్టపడటం లేదు. తెల్ల బియ్యం అన్నం బదులుగా బియ్యం, ముడి బియ్యం లేదా తక్కువ కార్బోహైడ్రేట్లు, ఎక్కువ ఫైబర్ ఉన్న చిరుధాన్యాలు తీసుకుంటున్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం వరికి బదులుగా ఇతర పంటలను పండించాలని రైతులను విశ్లేషిస్తున్నట్లు చెబుతున్నారు. ఇక తాజా అధ్యయనాల ప్రకారం మన దేశంలో ఇటీవల డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుమారు 10.1 కోట్ల మంది భారతీయులు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని ఓ అంచనా. జాతీయ స్థాయిలో చూస్తే డయాబెటిస్ రోగుల సంఖ్య ఏడాదికేడాది పెరిగిపోతోందని వైద్య వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇక ఏపీలో కూడా డయాబెటిస్ రోగుల సంఖ్య తీవ్రంగా ఉందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వంటి నివేదికల ప్రకారం పురుషులలో సుమారు 10.5%, మహిళలలో 8.7% మంది అధిక రక్త చక్కెర స్థాయిలు (డయాబెటిస్)తో బాధపడుతున్నట్లు వెల్లడైంది.

# ముమ్మాటికీ ఉగ్ర దాడే

**న్యూఢిల్లీ**

దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట వద్ద 12 మందిని బలి తీసుకున్న కారు పేలుడు ఘటన ముమ్మాటికీ ఉగ్రవాద దాడేనని కేంద్ర మంత్రివర్గం తేల్చిచెప్పింది. ఈ పేలుడుపై విచారణ వేగవంతం చేయాలని దర్యాప్తు సంస్థలను ఆదేశించింది. దుశ్చర్యకు కారకులైన దుండగులను, వారి భాగస్వాములను, వారి వెనుక ఉన్న అసలైన కుట్రదారులను సాధ్యమైనంత త్వరగా చట్టం ముందుకు తీసుకురావాలని నిర్దేశించింది. ఉగ్రవాద పోషకులను వదిలిపెట్టబోమని తేల్చిచెప్పింది. విచారణలో ఎలాంటి జాప్యం చేయొద్దని దర్యాప్తు సంస్థలకు సూచించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఢిల్లీ దాడిలో మరణించివారి ఆత్మశాంతి కోసం ప్రధాని, మంత్రులు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. దాడిలో సామాన్యులు మరణించడం పట్ల తీవ్ర విచారం వ్యక్తంచేస్తూ మంత్రివర్గ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు. మొత్తం పరిస్థితిని ఉన్నత స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు కేబినెట్ వెల్లడించింది. ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదని మంత్రివర్గం తమ తీర్మానంలో స్పష్టంచేసింది. ఉగ్రవాదం ఎక్కడ, ఏ రూపంలో ఉన్నాసరే అంతం చేయాల్సిందేనని పేర్కొంది. దర్యాప్తు జరుగుతున్న తీరు, కుట్రదారులను గుర్తించడానికి చేపట్టిన చర్యలను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మంత్రివర్గ సహచరులకు తెలియజేశారు.

**'భద్రతపై కేబినెట్ కమిటీ' సమావేశం**

ఢిల్లీ పేలుడు ఘటనను మతిలేని ఉగ్రవాద చర్యగా కేబినెట్ అభివర్ణించింది. ఈ పిరికిపంద చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్పష్టంచేసింది. బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటించింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. బాధితులకు తగిన సాయం, చికిత్స అందించడంలో వైద్య సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, దర్యాప్తు సంస్థల సిబ్బంది, సాధారణ పౌరులు చురుగ్గా వ్యవహరించారని ప్రశంసించింది. వారి అంకితభావం, విధి నిర్వహణలో చిత్తశుద్ధి శ్లాఘనీయమని ఉద్ఘాటించింది. బాధితులకు అండగా ఉంటామని ప్రకటించింది. దేశ పౌరుల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రివర్గం తేల్చిచెప్పింది. జాతీయ భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు మోదీ నేతృత్వంలో 'భద్రతపై కేబినెట్ కమిటీ' సమావేశం జరిగింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హెూంమంత్రి శాఖ మంత్రి అమిత్ షా తదితరులు హాజరయ్యారు. ఢిల్లీ పేలుడు ఘటనతోపాటు తాజా పరిస్థితిపై ఉన్నతాధికారులతో కలిసి సమీక్షించారు.

**రూ.25,060 కోట్లతో ఎగమతి ప్రోత్సాహక మిషన్**

ఎగమతి ప్రోత్సాహక మిషన్(ఈపీఎం)కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేసింది. ఆరు ఆర్థిక సంవత్సరాల్లో రూ.25,060 కోట్లతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభిస్తారు. భారత ఉత్పత్తులపై అమెరికా ప్రభుత్వం భారీగా సుంకాలు విధించిన నేపథ్యంలో దేశీయ ఎగుమతిదారులను ఆదుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఇందులో రెండు ఉప పథకాలు ఉన్నాయి. అవి నిర్యాత్ పోత్రాహన్(రూ.10,410 కోట్లు), నిర్యాత్ దిశ(రూ.14,659 కోట్లు). అరుదైన ఖనిజాలైన గ్రాఫైట్, సేసియం, రుబీడియం జిర్కోనియంపై రాయల్టీ రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది. దేశీయంగా ఉత్పత్తిని పెంచడం, దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించుకోవమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో మన దేశంలో ఇంధన భద్రత మరింత బలోపేతం అవుతుందని చెబుతున్నారు. ఆయా ఖనిజాలపై రాయల్టీని తగ్గించబోతున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. మన దేశం నుంచి విదేశాలకు ఎగుమతులను మరింతగా ప్రోత్సహించడానికి వీలుగా క్రెడిట్ గ్యారంటీ పథకాన్ని ప్రవేశపెట్టడానికి మంత్రివర్గం ఆమోదం తెలియజేసింది. ఈ పథకంలో భాగంగా ఎగుమతిదారులకు 100 శాతం క్రెడిట్ గ్యారంటీ కవరేజీని వర్తింపజేస్తారు. అర్హులైన ఎగుమతిదారులకు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు(ఎంఎస్‌ఎంఈ) అదనంగా రూ.20,000 కోట్ల మేర రుణ సౌకర్యం కల్పించబోతున్నారు.

# ముంబై దాడుల తరహాలో పేలుళ్లకు కుట్ర..

**న్యూఢిల్లీ**

పాకిస్థాన్ లో కూర్చుని కుట్రలు చేసి భారత్‌లో దాడులకు పాల్పడే ఉగ్రవాదులు.. తాజాగా రూటు మార్చారు. పాక్‌లోని ఉగ్ర స్థావరాలను భారత్ ధ్వంసం చేయటంతో స్థావరాలను టర్కీకి మార్చారు. సోమవారం ఢిల్లీలో కారు బాంబు దాడికి పాల్పడిన ఫరీదాబాద్ ఉగ్ర ముఠాకు.. జైషే మహ్మద్ ఉగ్రవాదులు టర్కీ నుంచి ఆదేశాలు ఇచ్చినట్లు భారత నిఘా సంస్థలు గుర్తించాయి. దర్యాప్తులో సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో దేశవ్యాప్తంగా ఏకకాలంలో 200 చోట్ల శక్తిమంతమైన బాంబులు పేల్చి అల్లకల్లోలం సృష్టించాలని కుట్ర చేసినట్లు తేలింది. గత దీపావళి పండుగ సందర్భంగానే ఈ కుట్రను అమలు చేయాలని భావించినప్పటికీ వీలు కాకపోవటంతో డిసెంబర్ 6న, జనవరి 26న దాడి చేయాలని ప్రణాళిక వేసినట్లు గుర్తించారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలన్నింటినీ భారత సైన్యం ధ్వంసం చేయటంతో అక్కడి ఉగ్ర ముఠాలు సురక్షితమైన కొత్త స్థావరాన్ని వెతుక్కున్నాయి. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో)లో భాగమైన టర్కీని ఉగ్ర డెన్‌గా మార్చుకున్నాయి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు భాగస్వామిగా ఉన్న నాటో కూటమి సభ్యదేశాలపై ఎవరు దాడి చేసినా ఇతర సభ్యదేశాలన్నింటిపై దాడిచేసినట్లుగానే భావించి అన్ని దేశాలు శత్రువుపై దాడి చేయాలన్న నిబంధన ఉండటంతో టర్కీపై భారత్ దాడి చేయదన్న ధీమాతో తమ కార్యకలాపాలను అక్కడికి మార్చినట్లు నిపుణులు చెబుతున్నారు. పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ ఉగ్రవాది ఒకరు టెలిగ్రాంలో రెండు గ్రూపుల ద్వారా ఫరీదాబాద్ కేసులో అరెస్టయిన వైద్యులను ఉగ్రవాదంవైపు ఆకర్షించినట్లు నిఘా వర్గాలు ఆధారాలు సంపాదించాయి. 'ఫర్జాందాన్ ఇ దారుల్ ఉలూమ్ (దీయోబంద్), ఉమర్ బిన్ ఖత్తబ్' అనే టెలిగ్రాం గ్రూపుల ద్వారా వీరు తరుచూ సంభాషించుకునేవారని గుర్తించారు. ఇటీవల జమ్ముకశ్మీర్ పోలీసులు అరెస్టు చేసిన వైద్యులను ఉగ్రవాదంపై మళ్లించాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న షోపియాన్‌కు చెందిన మత గురువు ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్ ఆగాహ్ ఈ టెలిగ్రాం గ్రూపుల ద్వారానే టర్కీలోని జైషే మహ్మద్ ఉగ్రవాదితో సంభాషించినట్లు భావిస్తున్నారు. ఈ గ్రూపుల ద్వారా కశ్మీర్ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయాలని పిలుపునిస్తూ మెల్లిగా భారత్‌పై ఉగ్రదాడులు చేసేలా వారిని పురికొల్పినట్లు గుర్తించారు. ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన ఉగ్రవాది ఉమర్ నబీ కూడా ఈ గ్రూపుల్లో సభ్యుడేనని భావిస్తున్నారు.

%ఇమామ్ ఇర్ఫాన్, నబీలు రెండుసార్లు టర్కీ వె ళ్లి వారి జైషే హ్యాండ్లర్‌ను కలిసినట్లు నిఘా వరాల సమాచారం. ఆ తర్వాతే ఫరీదాబాద్ మాడ్యూల్ విస్తరణ వేగం పుంజుకుందని పేర్కొన్నాయి. మరింత మందిని ఉగ్రవాదంవైపు మళ్లించేందుకు, దాడులకు కావాల్సిన సరంజామాను సమకూర్చుకునేందుకు టర్కీ హ్యాండ్లర్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న ఉగ్ర డాక్టర్లను దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో పనిచేసేలా ప్రోత్సహించినట్లు అనుమానిస్తున్నారు. అందులో భాగంగా డాక్టర్ ముజమ్మిల్ అల్ ఫలాహ్ యూనివర్సిటీలో చేరగా, డాక్టర్ అదీల్ సహరాన్‌పూర్‌లో ఉద్యోగంలో చేరాడు. వీరంతా ఎవరెవరితో టచ్‌లో ఉన్నారు అనేదానిపై దర్యాప్తు అధికారులు ఇప్పుడు దృష్టి పెట్టారు.

**ముంబై దాడుల తరహాలో పేలుళ్లకు కుట్ర..**

ఈ ఉగ్రవాద ముఠా దేశంలో కనీవినీ ఎరుగని రీతిలో దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. 2008 నవంబరు 26న పాకిస్థాన్ ఉగ్రవాదులు ముంబైలో మెరుపు దాడులకు పాల్పడిన తరహాలో దేశంలోని ప్రధాన నగరాల్లోని కీలక ప్రదేశాలు, రైల్వే స్టేషన్లు, పెద్దపెద్ద షాపింగ్ మాల్స్‌లో దాదాపు 200 చోట్ల ఏకకాలంలో అత్యంత శక్తిమంతమైన ఐఈడీ బాంబులు పేల్చి విధ్వంసం సృష్టించాలని ప్రణాళిక వేసినట్లు నిఘా వర్గాలు తెలిపాయి.



**దీపావళికే దాడికి ప్రణాళిక**

పోలీసుల అదుపులో ఉన్న డాక్టర్ ముజమ్మిల్ ఉగ్ర కుట్ర గురించి విచారణలో కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. గత దీపావళి రోజునే ఢిల్లీలో దాడులు చేయాలని ప్రణాళిక వేసినట్లు అతడు తెలిపాడు. అందుకోసం ఢిల్లీలోని ఎర్రకోట, ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆల యం తదితర చోట్ల రెక్కీ నిర్వహించినట్లు అంగీకరించాడని తెలిసింది. ఈ పేలుళ్లకు గత జ నవరి నుంచే ప్రణాళిక వేసినట్లు పోలీసులు తెలిపారు. దీపావళి ప్రణాళిక తప్పిపోవటంతో డిసెంబరు 6న (బాబ్రీ మసీదు కూల్చివేసిన రోజు) దేశవ్యాప్తంగా దాడులు చేయాలని ప్రణాళిక వేసినట్లు ముజమ్మిల్ తెలిపాడు. వచ్చే ఏడాది జనవరి 26న గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఢిల్లీ లో భీకర దాడులకు కూడా కుట్ర చేసినట్లు ఒప్పుకున్నాడని సమాచారం. ఎర్రకోట బాంబుదాడికి కారణమైన ఉమర్ నబీ డిసెంబరు 6న దాడికి సిద్ధమయ్యాడని, అనుకోని విధంగా ఫరీదాబాద్ మాడ్యూల్ పోలీసులకు దొరికిపోవటంతో ముందుగానే ఎర్రకోట వద్ద దాడి చేశాడని దర్యాప్తు అధికారులు తెలిపారు. ఉమర్ నబీ ఆత్మాహుతి దాడికి ముందు రామ్‌లీలా మైదాన్ సమీపంలోని ఓ మసీదుకు వెళ్లినట్లు ఢిల్లీ పోలీసులు బుధవారం వెల్లడించారు.

**బాధితులకు ప్రధాని పరామర్శ**

కారు బాంబు దాడిలో గాయపడి ఎల్‌ఎన్‌జేపీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ప్రధాని మోదీ బుధవారం పరామర్శించారు. భూటాన్ పర్యటన ముగించుకొని ఢిల్లీకి చేరుకున్న వెంటనే ఆయన నేరుగా ఆస్పత్రికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు. అనంతరం మోదీ ట్వీట్ చేశారు. 'ఆస్పత్రికి వెళ్లి బాధితులను కలిశాను. వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. బాంబు దాడి కుట్ర కారకులను చట్టం ముందు నిలబెడతాం' అని పేర్కొన్నారు.

**నబీ మరో కారు లభ్యం**

ఉమర్ నబీకి చెందిన మరో కారును పోలీసులు బుధవారం గుర్తించారు. ఎరుపు రంగు ఎకోస్పోర్ట్ కారు (డీఎల్10సీకే0458)ను ఫరీదాబాద్ జిల్లా ఖందవాలీలో సీజ్ చేశారు. ఈ కారులో కూడా బాంబులు అమర్చారేమోనన్న అనుమానంతో ఢిల్లీ పోలీసులు హరియాణా, యూపీ పోలీసులను అలర్ట్ చేసి బుధవారం భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు హరియాణా పోలీసులు ఖందవాలీ గ్రామంలో దానిని గుర్తించటం, అందులో బాంబులు లేకపోవటంతో ఊపిరి పీల్చుకున్నారు.

**పరారీలో మరో ఉగ్ర వైద్యుడు నిసారుల్ హాసన్!**

అల్ ఫలాహ్ వర్సిటీలో పోలీసుల దర్యాప్తు సందర్భంగా మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. వర్సిటీలో పనిచేస్తున్న మరో ఉగ్ర వైద్యుడు నిసారుల్ హాసన్ పరారీలో ఉన్నట్టు గుర్తించారు. శ్రీనగర్‌లోని శ్రీమహరాజా హరిసింగ్ ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సమయంలో నిసారుల్ హాసన్‌కు ఉగ్రవాదులతో సంబంధం ఉన్నట్టు బయటపడింది. దీనితో 2023 నవంబర్‌లో నిసారుల్ హాసన్‌ను జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉద్యోగం నుంచి తొలగించారు. తర్వాత నిసారుల్ అల్ ఫలాహ్ యూనివర్సిటీలోని వైద్య కళాశాలలో ప్రొఫెసర్‌గా చేరాడు.

**11 రోజుల క్రితమే కారు కొని.. బాంబులతో సగం ఢిల్లీ చుట్టేసి!**

ఎర్రకోట సమీపంలో భారీ పేలుడుకు కారణమైన హుండై ఐ20 పాత కారును 11 రోజుల క్రితమే కొనుగోలు చేసినట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాకు చెంది న తారీఖ్ పేరిట తప్పుడు డాక్యుమెంట్లతో దాన్ని కొనుగోలు చేశారని తెలిసినట్టు అధికారులు చెప్పా రు. అక్టోబరు 29న దానిని కొనగానే పొల్యూషన్ సర్టిఫికెట్ తీసుకున్నారని.. తర్వాత నేరుగా తీసుకెళ్లి అల్ ఫలాహ్ వర్సిటీలో పార్కింగ్ చేశారని వెల్లడించారు. ఆ సమయంలో కారులో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని గుర్తించినట్టు చెప్పారు. ఈ నెల 9న తోటి ఉగ్రవాదులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఉగ్ర వైద్యుడు ఉమర్ నబీ ఆందోళనకు గురై దాక్కున్నాడని.. ఈ నెల 10న పేలుడు పదార్థాలున్న ఆ కారును తీసుకుని ఢిల్లీ వైపు బయలుదేరాడనీ తెలిపారు. పేలుడుకు ముందు ఈ కారు దాదాపు సగం ఢిల్లీ అంతా చుట్టేసి వచ్చినట్టు గుర్తించామని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ఉగ్ర వైద్యుడు ఉమర్ ఢిల్లీలోని ఆరు జిల్లాల పరిధిలోని 12 కీలక ప్రాంతాల్లో సంచరించినట్టు తేలిందని చెప్పారు. జనసమ్మర్థం, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే కీలక ప్రాంతాలు నేతాజీ సుభాష్ ప్లేస్, అశో క్ విహార్, కన్నాట్ ప్లేస్, రంజిత్ ఫ్లైఓవర్, డిలైట్ సినిమా, షహీద్ భగత్‌సింగ్ మార్గ్, రోహ్తక్ రోడ్, కశ్మీరీగేట్, దరియాగంజ్, ఎర్రకోట తదితర చోట్లకు వెళ్లినట్టు సీసీ కెమెరాల ఫుటేజీలతో గుర్తించినట్టు చెప్పారు. నిఘాను తప్పుదారిపట్టించేందుకు గానీ, పోలీసులు, భద్రతా ఏర్పాట్లు ఏ మేరకు ఉన్నాయని పరిశీలించేందుకు గానీ ఉమర్ ఇలా కీలక ప్రాం తాల్లో తిరిగి ఉంటాడని వెల్లడించారు.

**మెల్లగా వచ్చి.. ఒక్కసారిగా పేలి..**

కారు బాంబు పేలుడుకు సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలు బుధవారం బయటికి వచ్చాయి. 15 సెకన్ల నిడివి ఉన్న వీడియోలో రోడ్డు మొత్తం ట్రాఫిక్‌తో నిండి ఉంది. వాహనాలు మెల్లగా కదులుతున్నాయి. సాయంత్రం 6.50 గంటల సమయంలో ఒక కారు పేలిపోయి భారీ అగ్నిగోళం ఏర్పడింది. ఆ కారుతోపాటు చుట్టుపక్కల ఉన్న వా హనాలు ధ్వంసమయ్యాయి. దాని ధాటి కి సీసీ కెమెరాలు కూడా ధ్వంసమై వీడి యో రికార్డింగ్ ఆగిపోయింది. ఆ క్షణం వరకు కంట్రోల్ రూమ్‌లో రికార్డయిన వీడియోను అధికారులు సేకరించారు.

## నిర్మల సంతకం ఫోర్జరీ చేసి 99 లక్షలు చోరీ!



**ముంబై**

సైబర్ నేరగాళ్లు మరీ బరి తెగిస్తున్నారు. ఏకంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఓ వృద్ధమహిళ నుంచి రూ.99 లక్షలు కొట్టేశారు. ఈ ఘటన మహారాష్ట్రలోని పుణెలో జరిగింది. ఎల్ఐసీలో పని చేసి పదవీ విరమణ పొందిన 62 ఏళ్ల వయసున్న ఓ మహిళకు అక్టోబరు నెల చివరి వారంలో ఓ అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. 'డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ' అనే ఓ ప్రభుత్వ సంస్థకు చెందిన వ్యక్తిగా పరిచయం చేసుకొని.. పలు తప్పుడు లావాదేవీలు, మనీల్యాండరింగ్ వ్యవహారాల్లో మీ ఫోన్ నెంబరును ఉపయోగించారని ఆ మహిళకు తెలిపాడు. ఆ తర్వాత మరొకడికి కాల్ కనెక్ట్ చేశాడు. ఆ వ్యక్తి.. తాను పోలీసు అధికారినని, మీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేస్తున్నామని, మీ మీద అరెస్టు వారెంటు జారీ అయ్యిందని భయపెట్టాడు. ఈ మేరకు ప్రభుత్వ లోగో, నిర్మలా సీతారామన్ సంతకంతో కూడిన ఓ పత్రాన్ని ఫోన్‌లోనే చూపించాడు. వయసు దృష్ట్యా మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఖాతాల్లోని సొమ్మును పరిశీలించాల్సి ఉంది కాబట్టి, సొమ్మును ఆర్బీఐ అకౌంట్లకు బదిలీ చేయాలని ఆదేశించాడు. బెదిరిపోయిన ఆ వృద్ధ మహిళ పలు ఖాతాలకు రూ.99 లక్షలు బదిలీ చేశారు. ఈ మేరకు ఈడీ పేరిట ఓ తప్పుడు రశీదు కూడా ఆమెకు వాట్సాప్ చేశారు సదరు మోసగాళ్లు. ఆ తర్వాత వారికి ఆ మహిళ ఫోన్ చేయగా.. స్విచాఫ్ అని రావటంతో, మోసపోయానని గ్రహించి పోలీసుల కు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు

# తీర్పుల జాప్యంపై కొరడా

**న్యూఢిల్లీ**

న్యాయవ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా సుప్రీంకోర్టు ఒక కీలకమైన ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. హైకోర్టు న్యాయమూర్తులు తీర్పులను రిజర్వ్ చేసిన తేదీ, వెలువరించిన తేదీ, వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన తేదీ వంటి వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించింది. ఇందుకోసం ప్రతి హైకోర్టు తమ వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా ఒక డాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ముఖ్యంగా, ఆరు నెలలకు పైగా రిజర్వ్‌లో ఉండిపోయిన తీర్పుల వివరాలను, ఆరు నెలల తర్వాత వెలువరించిన తీర్పుల సంఖ్యను తప్పనిసరిగా ఈ డాష్‌బోర్డులో వెల్లడించాలని స్పష్టం చేసింది.

**అసలు ఎందుకీ ప్రతిపాదన?**

జార?ండ్ హైకోర్టులో తీర్పులు సుదీర్ఘకాలం పాటు రిజర్వ్‌లో ఉండిపోతున్న ఉదంతానికి సంబంధించిన ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టులోని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం ఈ వ్యాఖ్యలు చేసింది. న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే పారదర్శకత అత్యవసరమని అభిప్రాయపడింది. అంతేగాక 'ప్రతి హైకోర్టులో, ఏ న్యాయమూర్తి ఎన్ని తీర్పులు రిజర్వ్ చేశారు, వాటిలో ఎన్ని వెలువరించారు, ఎన్ని రోజుల్లో ఆ ప్రక్రియ పూర్తిచేశారు.. అనే వివరాలు ప్రజలందరికీ తెలియాలి. ఆరు నెలలు దాటినా వెలువరించని తీర్పులు ఎన్ని? ఆరు నెలల తర్వాత వెలువరించినవి ఎన్ని? అన్నింటికంటే ముఖ్యంగా, తీర్పు వెలువరించిన తర్వాత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడానికి ఎన్ని రోజులు పడుతోంది అనేది స్పష్టంగా తెలియాలి' అని జస్టిస్ సూర్యకాంత్ నొక్కిచెప్పారు. దీనికి జస్టిస్ బాగ్చి స్పందిస్తూ, 'ఇది ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల పారదర్శకతను, జవాబుదారీతనాన్ని చూపిస్తుంది' అని అన్నారు.

**హైకోర్టులకు ఆదేశాలు**

ఈ ఏడాది జనవరి 31లోపు రిజర్వ్ చేసి, మే 5, 2025 నాటికి కూడా వెలువరించని తీర్పుల వివరాలపై నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్‌ను గతంలోనే ఆదేశించింది. బుధవారం నాటి విచారణలో, కొన్ని హైకోర్టులు మాత్రమే అఫిడవిట్లు దాఖలు చేశాయని, మిగిలినవి ఇంకా సమర్పించలేదని ధర్మాసనం గుర్తించింది. నివేదిక ఇవ్వని రిజిస్ట్రార్ జనరల్స్ రెండు వారాల్లోగా అఫిడవిట్లు సమర్పించాలని, లేనిపక్షంలో తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ సందర్భంగా, అమికస్ క్యూరీ ఫౌజియా షకీల్ నివేదికను పరిశీలించిన ధర్మాసనం, అన్ని హైకోర్టులకు మరికొన్ని కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత విధానంలో భాగంగా తీర్పు రిజర్వ్, వెల్లడి, అప్‌లోడ్ తేదీల వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచడానికి ప్రస్తుతం హైకోర్టులు అనుసరిస్తున్న విధానం ఏమిటో తెలపాలని చెప్పింది. ఈ సమాచారాన్ని బహిర్గతం చేయడం వల్ల ఏవైనా ఇబ్బందులు లేదా ప్రతికూల పరిణామాలు ఎదురవుతాయని భావిస్తే, ఆ వివరాలను కూడా తెలియజేయాలని చెప్పింది. నాలుగు వారాల్లోగా ఈ వివరాలపై అఫిడవిట్లు దాఖలు చేయాలనిరిజిస్ట్రార్ జనరల్స్‌కు సూచించింది.

## బిహార్‌లో ఎన్డీయేదే గెలుపు

**న్యూఢిల్లీ**

బిహార్‌లో అధికార పీఠం మళ్లీ ఎన్డీయేదేనని మరో రెండు ఎగ్జిట్‌పోల్స్ వెల్లడించాయి. రెండో విడత పోలింగ్ ముగిసిన వెంటనే మంగళవారం సాయంత్రం 9 ఎగ్జిట్‌పోల్స్ విడుదలవగా.. అన్నీ ఎన్డీయేదే గెలుపు అని పేర్కొన్నాయి. అధికార కూటమికి 130కి పైగా సీట్లు వస్తాయని తెలిపాయి. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ (ఎంజీబీ)కి 100లోపే వస్తాయని అంచనా వేశాయి. అయితే, బుధవారం మరో రెండు సంస్థల ఎగ్జిట్‌పోల్స్ విడుదలయ్యాయి. టుడేస్ చాణక్య సంస్థ ఎన్డీయేకు భారీ మెజారిటీ వస్తుందని అంచనా వేయగా.. యాక్సిస్ మై ఇండియా మాత్రం బొటాబొటి మెజారిటీ వస్తుందని పేర్కొనడం గమనార్హం. ఎంజీబీపై ఎన్డీయే ఆధిపత్యం ప్రదర్శిస్తుందన్న యాక్సిస్ మై ఇండియా.. 75–76 సీట్లతో ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని చెప్పడం విశేషం. ఎన్డీయేకు 121–141 సీట్లు వస్తాయని.. ఎంజీబీకి 98–118 సీట్లు వస్తాయని తెలిపింది. ఇక ప్రశాంత్ కిశోర్ పార్టీకి 0–2 సీట్లు వస్తాయంది. టుడేస్ చాణక్య మాత్రం ఎన్డీయేకు 160 సీట్లు వస్తాయని, ఎంజీబీ 77 సీట్లకే పరిమితమవుతుందని పేర్కొంది. మొత్తం మీద 10 ఎగ్జిట్‌పోల్స్ ఎన్డీయేకు అధికారం ఖాయమని వెల్లడించగా.. ఒక్క ఎగ్జిట్‌పోల్ మాత్రం ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్య కంటే ఒక సీటు తక్కువ (121) వచ్చే అవకాశం ఉందని తెలిపింది. బిహార్‌లో బ్రాహ్మణులు, రాజ్‌పుత్‌లు, వైశ్యులు, ఎస్సీలు, యాదవేతర ఓబీసీలు, అత్యంత వెనకబడిన వర్గాలు ఎక్కువగా ఎన్డీయే వైపే మొగ్గు చూపినట్లు టుడేస్ చాణక్య విశ్లేషణలో తేల్చింది. ఎన్డీయేకు దాదాపు 44 శాతం ఓట్లు, ఎంజీబీకి 38 శాతం, ఇతరులకు 18 శాతం ఓట్లు లభిస్తాయని అంచనా వేసింది. అయితే బిహార్‌లో ఎన్డీయే అధికారంలోకి రాదని, నితీశ్‌కు మళ్లీ సీఎం పదవి దక్కే అవకాశం ఉందని ప్రశాంత్ కిశోర్ ఓ చానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.


# బిజినెస్

## పీఎంస్వనిధి పథకాన్ని డిజిటల్ రూపంలో పొందే ఛాన్స్




ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) వీధి వ్యాపారులకు గుడ్‌న్యూస్ ప్రకటించింది. పీఎం స్ట్రీట్ వెండార్స్ ఆత్మనిర్భర్ నిధి(పీఎంస్వనిధి), ఇతర బ్యాంకు సౌకర్యాల కోసం డిజిటల్ పరిష్కారాలను ప్రారంభించినట్టు ప్రకటనలో వెల్లడించింది. దీనికోసం ప్రత్యేక డిజిటల్ ప్లాట్‌ఫామ్, ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చామని, దీనివల్ల వీధి వ్యాపారులు భౌతికంగా బ్యాంకు బ్రాంచుల నుంచి మాత్రమే కాకుండా ఇకపై డిజిటల్ మార్గాల ద్వారా ఈ పథకాన్ని మరింత సులభంగా యాక్సెస్ చేయవచ్చని వెల్లడించింది. కోవిడ్-19 మహమ్మారి కారణంగా జీవనోపాధి కోల్పోయిన వీధి వ్యాపారులకు సులభంగా నిధులు లభించేందుకు కేంద్రం తీసుకొచ్చిన పథకమే పీఎంస్వనిధి. బ్యాంకు నిర్ణయంతో దరఖాస్తు, డాక్యుమెంటేషన్ (ఈ-సంతకం), రుణ మంజూరు మొదలైన ప్రక్రియలు సరళంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయి. ఇది తమ జవాబుదారీతనాన్ని, టెక్నాలజీ వినియోగంలో నిబద్ధతను సూచిస్తుందని బ్యాంకు అధికారిక ప్రకటనలో పేర్కొంది.

## ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్




బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) రంగంలోకి అడుగు పెడుతున్నట్లు అదానీ గ్రూప్ ప్రకటించింది. గుజరాత్‌లోని ఖవ్డాలో 1,126 మెగావాట్/ 3,530 మెగావాట్ అవర్ సామర్థ్యంతో ఏర్పాటు కాబోతున్న ఈ ప్రాజెక్టు 2026 మార్చికి అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టులో 700కు పైగా బీఈఎస్ఎస్ కంటెయినర్లు ఏర్పాటు చేస్తున్నారు. దేశంలో ఒకే చోట ఏర్పాటవుతున్న అతి పెద్ద ఇంధన స్టోరేజీ ప్రాజెక్టు ఇదని, ప్రపంచంలోని అతి పెద్ద ప్రాజెక్టుల్లో ఇదీ ఒకటని సంస్థ వివరించింది. లిథియం అయాన్ బ్యాటరీ టెక్నాలజీ, అత్యాధునిక ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో ఈ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నారు. 2027 మార్చి నాటికి 15 గిగావాట్ అవర్ సామర్థ్యాన్ని, అయిదేళ్లలో 50 గిగావాట్ అవర్ సామర్థ్యానికి చేరుకోవాలన్నది సంస్థ లక్ష్యం. దేశ ఇంధన రంగంలో సుస్థిరత: సౌర, పవన వ్యవస్థల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును నిల్వ ఉంచి, అవసరమైనప్పుడు వాడుకునేలా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా దేశ ఇంధన రంగానికి స్వావలంబన, సుస్థిరత లభిస్తుందని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ పేర్కొన్నారు. దీనివల్ల నమ్మకమైన, స్వచ్ఛమైన, అందుబాటు ధరలో విద్యుత్ లభిస్తుందని వెల్లడించారు. దేశ ఇంధన భద్రత కోసం 24 గంటలూ కర్బన ఉద్గారాల్లేని స్వచ్ఛమైన ఇంధనాన్ని అందించడం ఈ ప్రాజెక్టు ఉద్దేశమని కంపెనీ తెలిపింది. సరఫరా వృథాను తగ్గించడం, సూర్యుడు అందుబాటులో లేని సమయంలో గ్రిడ్‌పై ఒత్తిడి పడకుండా ఇంధన సామర్థ్యం పెంచడం వంటివి ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని పేర్కొంది.

# జియోతో డబ్బు సంపాదన.. ఈ చిన్న పనితో రూ.72 వస్తూనే ఉంటాయ్

ముకేశ్ అంబానీ నేతృత్వంలోని దిగ్గజ టెలికాం సంస్థ రిలయన్స్ జియో మరో కొత్త తరహా ఆలోచనతో వచ్చింది. జియో డిజిటల్ ఛాంపియన్ పేరుతో సరికొత్త రిఫరల్ ప్రోగ్రామ్ లాంచ్ చేసింది. తమ అధికారిక సోషల్ మీడియా ఛానల్స్ ద్వారా ఈ కొత్త ప్రోగ్రామ్ ప్రకటించింది. తమ యూజర్లు నెట్‌వర్క్ రిఫర్ చేస్తూ వాటిని రివార్డ్స్‌గా మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. జియో స్టార్టర్ ప్యాక్‌లను ఇతరులకు రిఫర్ చేస్తూ కస్టమర్లు డబ్బులు సంపాదించుకోవచ్చు. అలాగే ఇతర బెనిఫిట్స్ సైతం లభిస్తాయి. అలాగే ఈజీమైట్రిప్ భాగస్వామ్యంతో లైఫ్ స్టైల్ రివార్డ్స్ సైతం అందిస్తోంది. ఎవరైనా జియో డిజిటల్ ఛాంపియన్ అయ్యే అవకాశం ఉంటుంది. ఎవరైతే ఇందులో చేరి డబ్బులు, రివార్డులు సంపాదించాలనుకుంటారో వారు జియోకు చెందిన డిజిటల్ ఛాంపియన్ వాట్సాప్ నంబర్ 80103 53535 నంబర్‌కు ఎఱ అని మెసేజ్ చేయాలి. దీంతో ప్రోగ్రామ్ సంబంధించిన వివరాలు వస్తాయి. అందులో రిజిస్టర్ చేసుకోవాలి. దీంతో వారికి సంబంధించిన ప్రత్యేకమైన రిఫరల్ లింక్ వస్తుంది. ఆ లింకును తమ స్నేహితులు, బంధువులకు పంపించడం, సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో షేర్ చేయాల్సి ఉంటుంది. ఎవరైనా ఆ లింక్ సాయంతో జియో స్టార్టర్ రీఛార్జ్ ప్యాక్ రూ.349తో రీఛార్జ్ చేసుకున్నట్లయితే 20 శాతం కమిషన్ అంటే రూ.72 వస్తాయి. అలా ఎన్ని సార్లు రీఛార్జ్ చేసుకుంటే అన్ని సార్లు వస్తూనే ఉంటాయి. ఎన్ని రిఫర్స్ అనేది గరిష్ఠ పరిమితి అనేది లేదు. ఎన్నిసార్లైనా లింక్ పంపొచ్చు, రీఛార్జ్ చేసుకోవచ్చు. రీఛార్జ్ చేసుకున్న ప్రతిసారి రూ.72 చొప్పున డబ్బులు గెలుచుకుంటారు. అలాగే అన్‌లిమిటెడ్ రివార్డ్స్ పొందవచ్చు.




వీటికి అదనపు బెనిఫిట్స్ సైతం ఉన్నాయి. సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో టాప్ రిఫరల్స్ పేర్లను జియో పోస్ట్ చేస్తుంది. ప్రతి నెల టాప్-3కి గోవా ట్రిప్ లభిస్తుంది. మూడు రోజులు రెండు రాత్రుల చొప్పున ఈజీమై ట్రిప్ ద్వారా గోవా ట్రిప్ పొందవచ్చు. కొత్త కస్టమర్లు సైతం ఈ రిఫరల్ ప్రోగ్రామ్ బెనిఫిట్స్ పొందవచ్చు. షేర్ చేసిన లింక్ ద్వారా జియో సిమ్ యాక్టివేట్ చేసుకోవడం ద్వారా బెనిఫిట్స్ అందుతాయి.వారు పాపులర్ బ్రాండ్స్ నుంచి ఆఫర్స్ పొందవచ్చు. ఈజీమైట్రిప్ ద్వారా విమాన టికెట్లపై రూ.2,220 తగ్గింపు పొందడంతో పాటు హోటల్ ఛార్జీలపై 15 శాతం తగ్గింపు లభిస్తుంది. అజియోలో రూ.1000 పైన కొనుగోలు చేస్తే 20 శాతం డిస్కౌంట్ లభిస్తుంది. స్విగ్గీలో రూ.499పైన ఆర్డర్ చేస్తే రూ.150 తగ్గింపు లభిస్తుంది. అయితే, ఈ బెనిఫిట్స్ క్లెయిమ్ చేసుకోవాలంటే కస్టమర్లు ఆన్‌లైన్ రిఫరల్ లింక్ ద్వారా జియో సిమ్ ఆర్డర్ చేసుకుని సెల్ఫ్ కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది.

# భారత ఐటీ కంపెనీలకు మంచి రోజులు

భారత ఐటీ రంగంలో మంచి రోజులొచ్చాయి. ఈ ఆర్థిక సంవత్సరం 2026 రెండో అర్ధభాగంలో భారతీ ఐటీ కంపెనీలు మెరుగైనా ఫలితాలను నమోదు చేయవచ్చని సెంట్రమ్ రీసర్చ్ నివేదిక అంచనా వేసింది. ఇందులు ప్రధాన కారణం ఏఐ ఆధారిత ప్రాజెక్టులు , మెరుగైన క్లయింట్ భాగస్వామ్యంతో పాటు విచక్షణా వ్యయంలో పెరుగుదల అని తెలిపింది. దీంతో ఇన్నాళ్లు ప్రపంచ వాణిజ్య అనిశ్చితులతో సతమతమవుతున్న కంపెనీలకు ఉపశమనం లభిస్తుందని చెప్పవచ్చు. చాలా రోజుల తర్వాత కంపెనీలు మెరుగైన ఫలితాలు అందుకోవచ్చనే నివేదిక విడుదలైంది. ఈ ఆర్థిక సంవత్సరం 2026 రెండో అర్ధభాగంలో మెరుగైన డీల్స్ వృద్ధిని పెంచే అవకాశం ఉందని నివేదిక నొక్కి చెప్పింది. భారత ఐటీ కంపెనీల వ్యాపారం రెండో అర్ధభాగంలో వేగం పుంజుకోనుందని తెలిపింది. అందుకు పెద్ద క్లయింట్లతో భాగస్వామ్యాలు, ఏఐ-ఫస్ట్ సర్వీసులకు పెరుగుతున్న డిమాండ్ ప్రధాన కారణమని నివేదిక తెలిపింది. ‘ ఏఐ ఆధారిత ప్రాజెక్టులు, క్లయింట్ ఎంగేజ్మెంట్‌లో మెరుగుదల, విచక్షణా వ్యయాల ప్రక్రియలో మెరుగుదల వంటి కారణంలతో భారత ఐటీ కంపెనీల వ్యాపారం ఈ ఆర్థిక ఏడాది రెండో అర్ధభాగంలో మెరుగైన ఫలితాలు అందుకోనుంది’ అని తన నివేదికలో సెంట్రమ్ రీసర్చ్ పేర్కొంది. భారత ఐటీ కంపెనీలు రికవరీ అయ్యేందుకు ప్రధానంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ సెక్టార్లు దోహదం చేస్తాయని నివేదిక తెలిపింది. బలమైన ఒప్పంద పైప్‌లైన్, స్కేలబుల్ ఆధునీకరణ కార్యక్రమాల మద్దతుతో ఐటీ కంపెనీలు వేగంగా రికవరీ అవుతాయని నివేదిక తెలిపింది. అయితే, రిటైల్, ఆటోమోటివ్ సెగ్మెంట్లు ఇప్పటికీ వివిధ కారణాలతో ఒత్తడిలోనే ఉంటాయని పేర్కొంది. క్లౌడ్, డేటా, ఏఐలలో పెట్టుబడులు మధ్యస్థ డిమాండ్ పునరుద్ధరణకు దారితీస్తాయని తెలిపింది. ఐటీ సేవలలో స్థిరమైన వృద్ధిని నిర్ధారిస్తాయని, ఈ మార్పు కోసం క్లయింట్ల భాగస్వామ్యం బలంగా ఉందని నివేదిక పేర్కొంది. ఉద్యోగుల నిర్వహణ కూడా స్థిరంగా ఉందని రిపోర్ట్ తెలిపింది.




# స్టార్ ఆల్‌రౌండర్ సహా ముగ్గురు అవుట్..! మినీ వేలానికి ముందు విడుదల చేయనున్న ఆర్‌సీబీ!

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ 2025 టైటిల్‌ను గెలిచి చరిత్ర సృష్టించింది. తొలిసారిగా టైటిల్‌ను గెలుచుకుంది. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో టైటిల్‌ను గెలిచి చిరకాల కలను సాకారం చేసుకుంది. మళ్లీ ఆ జట్టు ఐపీఎల్ 2026 సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా అడుగుపెట్టనున్నది. ఈ సారి ఆర్‌సీబీ జట్టులో పెద్దగా మార్పులు చేసేందుకు ఇష్టపడడం లేదు. అయితే, రాబోయే సీజన్ వేలానికి ముందు ట్రేడ్ విండో ఓపెన్ అయ్యింది. వేలానికి ఫ్రాంచైజీలు తమ జట్లను బలోపేతం చేసుకునేందుకు అనుమతి ఇచ్చే ఓ స్పెషల్ సిస్టమ్. ఎలాంటి వేలం లేకుండానే ఆటగాళ్లు ఓ జట్టు నుంచి మరో జట్టుకు మారే ఛాన్స్ ఉంటుంది. ఈ క్రమంలోనే ఆర్‌సీబీ పలువురు ఆటగాళ్లను విడుదల చేసే అవకాశం ఉంది. ఈ జాబితాలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్ స్టోన్ పేరు వినిపిస్తుంది. ఆర్‌సీబీ ఈ ఆల్‌రౌండర్‌ను విడుదల చేసే ఛాన్స్ ఉంది. ఆర్‌సీబీ అతన్ని రూ.8.75 కోట్లకు కొనుగోలు చేసింది. గత సీజన్‌లో లివింగ్ స్టోన్ కేవలం 112 మాత్రమే చేశాడు. అంచనాలను అందుకోలేకపోయిన అతన్ని విడుదల చేయాలని ఫ్రాంచైజీ యోచిస్తుంది. ఆర్‌సీబీలో ఇప్పటికే టిమ్ డేవిడ్, జితేష్ శర్మ, రొమిరియో షెఫర్డ్, జాకబ్ బెథెల్, కృనాల్ పాండ్యాతో మిడిలార్డర్ బలంగా ఉంది. దాంతో లివింగ్‌స్టోన్‌ను తప్పించే ఛాన్స్ ఉంది. అదే సమయంలో ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ కలిసి 39 వికెట్ల పడగొట్టి అద్భుతంగా రాణించారు. యష్ దయాల్, రసిక్ సలామ్‌లను విడుదల చేసే అవకాశం ఉంది. టోర్నీ చివరలో యష్ దయాల్ ఫామ్ తగ్గడంతో పాటు ఆఫ్ ఫీల్డ్ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇక రసిక్ సలామ్‌ను రూ.6కోట్లకు కొనుగోలు చేసినా.. కేవలం రెండు మ్యాచులు మాత్రమే ఆడాడు. ప్రత్యేకంగా తన ప్రభావాన్ని చూపించలేకపోయాడు. లివింగ్‌స్టోన్, దయాల్, రసిక్‌లను విడుదల చేస్తే ఆర్‌సీబీకి రూ.19.75కోట్లు మిగలనుండగా.. ఈ సొమ్మును మినీవేలంలో వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఎవరైనా విదేశీ ఆటగాడు, లేదంటే టీమిండియా రైజింగ్ స్టార్స్‌ను జట్టులోకి తీసుకునేందుకు వీలుంటుందని భావిస్తున్నది. ఇదిలా ఉండగా.. ఆర్‌సీబీ కీలక ఆటగాళ్లను నిలుపుకుంటున్నది. ఇందులో విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ ఓపెనింగ్ జోడీ హిట్ గత సీజన్‌లో అయ్యింది.రజత్ పాటిదార్ కెప్టెన్‌గా జట్టును నటిపించాడు. దేవ్‌దత్ పడిక్కల్ మూడవ స్థానంలో రాణించాడు. జితేశ్ శర్మ, మయాంక్ అగర్వాల్, టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, జాకబ్ బెథెల్, కృనాల్ పాండ్యా, జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్, లుంగీ ఎన్గిడి, నువాన్ తుషార, సూర్యశర్మ, స్వస్తిక్ చికారే, స్వప్నిల్ సింగ్, మనోజ్ భాండాంగే ఉన్నారు. లియామ్ లివింగ్‌స్టోన్, యష్ దయాల్, రసిఖ్ సలామ్, మోహిత్ రాఠి, అభినందన్ సింగ్ సింగ్‌ను రిలీజ్ చేసే అవకాశాలున్నాయి.




# భారత తుది జట్టులో ఇద్దరు వికెట్ కీపర్లు.. క్లారిటీ ఇచ్చిన కోచ్

భారత్-దక్షిణాఫ్రికా మధ్య తొలి టెస్టు ఈడెన్ గార్డెన్స్ వేదికగా శుక్రవారం (నవంబర్ 14) ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం? భారత తుది జట్టు ఎంపిక టీమ్ మెనెజ్‌మెంట్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ముఖ్యంగా వికెట్ కీపర్ల విషయంలో ఎవరిని సెలక్ట్ చేయాలని గంభీర్ అండ్ కో తర్జనభర్జన పడుతున్నారు. ఎందుకంటే ఇంగ్లండ్ పర్యటనలో గాయపడ్డ రెగ్యూలర్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి వచ్చాడు. మరోవైపు పంత్ బ్యాకప్‌గా ఉన్న ధ్రువ్ జురెల్ సైతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. వెస్టిం?డీస్ సిరీస్‌తో పాటు రంజీ ట్రోఫీలోనూ జురెల్ సెంచరీలతో సత్తాచాటాడు. దీంతో అతడికి తుది జట్టులో చోటు ఇవ్వాలని చాలా మంది మాజీలు సూచిస్తున్నారు. ఈ క్రమంలో హెడ్ కోచ్ గంభీర్ కూడా ఇద్దరూ స్పెషలిస్టు వికెట్ కీపర్లకు ప్లేయింగ్ ఎలెవన్‌లో ఛాన్స్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా భారత అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డెష్కాట్ చేసిన వ్యాఖ్యలు ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి. ఇద్దరు వికెట్ కీపర్లను తుది జట్టులో ఉంచడం కష్టమైనప్పటికీ, ఈ సమస్యకు పరిష్కరం తమ వద్ద ఉందని డెష్కాట్ తెలిపాడు. “కోల్‌కతా టెస్టు నుంచి ధ్రువ్ జురెల్‌ను మేము దూరంగా ఉంచలేము. కానీ ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంపిక చేయడం మెనెజ్‌మెంట్‌కు ఎల్లప్పుడూ బిగ్ ఛాలెంజ్‌నే. ఒకరికు ఛాన్స్ ఇవ్వాలంటే మరొకరు తప్పక తప్పుకోవాలి. అయితే తుది జట్టును ఎలా ఎంపిక చేయాలన్న విషయంపై మాకు ఒక క్లారిటీ ఉంది. ధ్రువ్ ఫామ్ గురుంచి ప్రత్యేక చెప్పాల్సిన అవసరం లేదు. బెంగళూరులో జరిగిన రంజీ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలు సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతడు ఆడడం దాదాపు ఖాయమని ర్యాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పేర్కొన్నాడు.




# స్పోర్ట్స్

## బాబర్ ఆజమ్‌ను వెనక్కు నెట్టిన విరాట్ కోహ్లి




ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా బ్యాటర్ల హవా కొనసాగింది. తాజా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. మరో స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి పాక్ ఆటగాడు బాబర్ ఆజమ్‌ను వెనక్కు నెట్టి టాప్-5లోకి చేరాడు. గత వారం ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో ఉండిన విరాట్ ఓ స్థానం మెరుగుపర్చుకొని ఐదో స్థానానికి ఎగబాకాడు. సౌతాఫ్రికా సిరీస్‌లో ఘోరంగా విఫలమైన బాబర్ రెండు స్థానాలు కోల్పోయి ఏడో స్థానానికి పడిపోయాడు. టాప్-10 మరో టీమిండియా స్టార్ ఆటగాడు కూడా తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఆసీస్ సిరీస్‌లో ఓ హాఫ్ సెంచరీతో రాణించిన శ్రేయస్ అయ్యర్ తొమ్మిదో స్థానాన్ని కాపాడుకున్నాడు. తాజాగా ర్యాంకింగ్స్‌లో ఇద్దరు పాక్ ఆటగాళ్లు భారీగా లబ్ది పొందారు. సౌతాఫ్రికా సిరీస్‌లో రాణించినందుకు యువ ఆల్‌రౌండర్ సైమ్ అయూబ్ ఏకంగా 18 స్థానాలు మెరుగుపర్చుకొని 36వ స్థానానికి ఎగబాకాడు. అదే సౌతాఫ్రికా సిరీస్‌లో పర్వాలేదనిపించి, నిన్న శ్రీలంకతో జరిగిన వన్డేలో శతక్కొట్టిన పాక్ టీ20 కెప్టెన్ సల్మాన్ అఘా 14 స్థానాలు మెరుగుపర్చుకొని 16వ స్థానానికి చేరాడు. పాక్‌తో సిరీస్‌లో సెంచరీ, హాఫ్ సెంచరీ చేసి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన సౌతాఫ్రికా ఆటగాడు క్వింటన్ డికాక్ నాలుగు స్థానాలు మెరుగుపర్చుకొని 15వ స్థానానికి చేరాడు. బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. ఆఫ్ఘనిస్తాన్ స్టార్ రషీద్ ఖాన్ టాప్ ప్లేస్‌లో కొనసాగుతుండగా.. ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ 2 స్థానాలు మెరుగుపర్చుకొని మూడో ప్లేస్‌కు చేరాడు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ రెండో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. భారత్ నుంచి టాప్-10లో కుల్దీప్ యాదవ్ (6) ఒక్కడే ఉన్నాడు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు అజ్మతుల్లా ఒమర్‌జాయ్ టాప్ ప్లేస్‌ను కాపాడుకోగా.. భారత ఆటగాడు అక్షర్ పటేల్ ఎనిమిదో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

# రోజుకు మూడు గంటలే నిద్రపోతున్న ది ప్యారడైజ్ టీమ్.. వారి కష్టాన్ని చూసి ఫ్యాన్స్ ఫిదా



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి రా రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాతో బ్లాక్‌బస్టర్ అందించిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌లో నాని చెప్పిన పంచ్ డైలాగులు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. సాధారణంగా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా పేరున్న నాని ఇలాంటి మాస్ యాక్షన్ రోల్‌లో కనిపించడం అభిమానుల్లోనే కాకుండా ఇండస్ట్రీ వర్గాల్లోనూ ఆసక్తిని పెంచింది. చిత్రబృందం 2026 మార్చి 26న 'ది ప్యారడైజ్'ను గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తోంది. అయితే, ఇటీవల షెడ్యూల్ ఆలస్యం, కార్మికుల సమ్మె వంటి కారణాలతో షూటింగ్ కొంత మందగించింది. అయినప్పటికీ డెడ్‌లైన్‌ను అందుకోవడానికి యూనిట్ నిద్రహారాలు మానేసి తీవ్రంగా కష్టపడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులోని ముచ్చింతల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు చిత్రీకరిస్తున్నారు. సెట్లో నాని, శ్రీకాంత్ ఓదెలతో పాటు మొత్తం టీమ్ రోజుకు కేవలం మూడు గంటలే నిద్రపోతూ, మిగతా సమయాన్ని షూటింగ్‌కి కేటాయిస్తున్నారని సమాచారం. ఈ డెడికేషన్ చూసిన సినీ అభిమానులు "డెడ్‌లైన్ కోసం ఇంతలా కష్టపడుతున్నారా?" అని ఆశ్చర్యపోతున్నారు. సోషల్ మీడియాలో నాని పట్ల ప్రశంసల వర్షం కురుస్తోంది. ఓటీటీ రైట్స్ విషయానికి వస్తే షూటింగ్ పూర్తికాకముందే భారీ రేటుకు అమ్ముడైన ప్రాజెక్ట్ ఇదేనని ఇండస్ట్రీ టాక్. ఒక ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ ముందుగానే భారీ మొత్తాన్ని చెల్లించి రిలీజ్ షెడ్యూల్ కూడా ఫిక్స్ చేసిందట. 'ది ప్యారడైజ్' గ్లింప్స్‌లో నాని పవర్‌ఫుల్ డైలాగులు, అదిరిపోయే బీజీఎం, స్టైలిష్ ప్రెజెంటేషన్ సినిమాపై హైప్‌ను మరింత పెంచాయి. ఇక ఈ సినిమాలో విలన్ పాత్రలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు నటిస్తున్నారు. చాలా రోజుల తర్వాత విలన్ రోల్‌లో కనిపించబోతున్న ఆయన ప్రెజెన్స్ సినిమా రేంజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్తుందని ఫ్యాన్స్ అంటున్నారు. గతంలో 'బుజ్జిగాడు', 'కన్నప్ప' చిత్రాల్లో కీలక పాత్రలు చేసిన మోహన్ బాబు, ఇప్పుడు నానితో తలపడబోతున్నారు. ఈ పాత్ర కోసం ఆయన ప్రత్యేక శిక్షణ తీసుకుని ఫిట్‌గా మారినట్లు తెలుస్తోంది.




# సుమ తనయుడి కొత్త సినిమా.. 'మౌగ్లీ' టీజర్ విడుదల

టాలీవుడ్ స్టార్ యాంకర్ సుమ కనకాల తనయుడు, యువ నటుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మౌగ్లీ 2025' ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ విన్నర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సినిమాలో రోషన్ సరసన సాక్షి సాగర్ మదోల్కర్ నటిస్తున్నారు. వైవా హర్ష ముఖ్య పాత్రలో కనిపించనున్నాడు. కాలా భైరవ సంగీతం అందిస్తున్నాడు.

## మా మూవీలో విలన్ ఎవరో ఊహించలేరు: అల్లరి నరేశ్



"నేనిప్పటివరకు చాలా జానర్స్ చేశాను. కానీ '12ఏ రైల్వే కాలనీ' లాంటి థ్రిల్లర్స్ చేయలేదు. ఈ సినిమా చూసి రెండు మూడు చోట్ల జర్క్ అవుతారు. మా మూవీలో విలన్ ఎవరు? అని ఊహించలేరు" అని 'అల్లరి' నరేశ్ చెప్పారు. 'పొలిమేర, ?పొలిమేర 2' చిత్రాల ఫేమ్ డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందించి, షో రన్నర్‌గా వ్యవహరించారు. నాని కాసరగడ్డ దర్శకత్వంలో 'అల్లరి' నరేశ్, కామాక్షీ భాస్కర్ల జోడీగా నటించారు. పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న రిలీజ్ కానుంది. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నాని మాట్లాడుతూ%-% "నవంబర్ 21 తర్వాత నాని అనే నా పేరు గట్టిగా వినిపిస్తుందని బలంగా నమ్ముతున్నాను" అని చెప్పారు. "ఈ సినిమా తర్వాత నన్ను ఆరాధన అని పిలుస్తారనే నమ్మకం ఉంది" అన్నారు కామాక్షి. "సస్పెన్స్ థ్రిల్లర్స్‌ని ఎంజాయ్ చేసేవారికి మా సినిమా ఓ మంచి ట్రీట్" అని అనిల్ విశ్వనాథ్ చెప్పారు.

# నా వల్ల కాదన్నా వినలేదు..

గత కొద్ది రోజుల నుంచి సినిమాల్లో బూతు కంటెంట్ మరీ ఎక్కువైపోతుంది. హీరో, హీరోయిన్ల మధ్య ఇంటిమేట్ సీన్స్ ఉండటం వల్ల ఫ్యామిలీ చిత్రాలు తగ్గిపోయాయి. అలాగే చాలామంది కుటుంబంతో కలిసి చూసేందుకు ఇబ్బంది పడుతున్నారు. అలాగే అలాంటి సీన్స్ చేయడానికి మాకూడా ఇబ్బందిగానే ఉందంటూ ఓ నటి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె మరెవరో కాదు మంగళవారం, తండేల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న దివ్య పిళ్లై. ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఎన్నో సినిమాల్లో గ్లామర్ రోల్స్‌లో నటించి ప్రశంసలు, విమర్శలు పొందింది. తాజాగా, ఇంటర్వ్యూలో పాల్గొన్న దివ్య తన తొలి సినిమాపై షాకింగ్ కామెంట్స్ చేసింది."నేను 'కళాపురుష్' అనే మలయాళం సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్‌లో నటించా. దర్శకుడు ఈ సీన్ గురించి వివరించిప్పుడు ఒప్పుకోలేదు. చుట్టూ జనం ఉండగా.. కెమెరాలలో రికార్డ్ అవుతుండగా నా వల్ల కాదని చెప్పేశాను. కోపం, బాధ ఇలా ఏ ఎమోషన్ అయినా చేస్తాను కానీ ఇంటిమేట్ సీన్స్‌లో చేయడం నా వల్ల కాదని చెప్పాను. అయినా వినలేదు.. డైరెక్టర్ చెప్పింది చేయాలని అన్నారు. కానీ ఆ తర్వాత నేను కూడా ఆలోచించా.. ఇలాంటి సీన్స్‌లో చేస్తే ప్రజలు నా గురించి, నా వ్యక్తిత్వం గురించి ఏమనుకుంటారో అనుకున్నా. కానీ టొవినో థామస్ కోసం షూటింగ్ పూర్తి చేశా. 80 కేజీల బరువు ఉన్న నటుడు నాపై పడుకుని ఉన్నప్పుడు కెమెరా పొజిషన్‌కు తగినట్లుగా ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వాలి. కెమెరా ఉన్నంతసేపు అతడి కింద నలిగిపోవాల్సిందే. ఆ సమయంలో ముద్దును కూడా ఎంజాయ్ చేయలేం. లిప్‌లాక్, ఇంటిమేట్ సీన్స్‌లో నటించేటప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా ఆ ఫీలింగ్ ఫేస్‌లో చూపించకూడదు. సహ నటుడు ఏం చేసినా కట్ చెప్పే వరకు భరిస్తూ ఉండాల్సిందే" అని చెప్పుకొచ్చింది. ప్రజెంట్ ఈ కామెంట్స్ గురించి తెలుసుకున్న వారంతా ఆశ్చర్యపోతున్నారు.



## భావోద్వేగాలు.. జీవిత సత్యాలు



విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రియలిస్టిక్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన మూవీ 'రోలుగుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో, హీరోయిన్లుగా నటించారు. తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా మాట్లాడుతూ, 'ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మా సినిమాపై ప్రశంసలు కురిపించారు. రియలిస్టిక్ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో సినిమాను అద్భుతంగా చేశారని అభినందించడం మా చిత్ర యూనిట్‌కు కొత్త ఎనర్జీ వచ్చింది. మ్యూజిక్ పై కూడా ఆయన ప్రశంసలు కురిపించారు. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ లాంచ్ చేసిన మా సినిమాలోని పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'ఖుషి' డైరెక్టర్ శివ నిర్వాణ మా సినిమా టీమ్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రేక్షకులకు ఈ సినిమా కంటెంట్ ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని భరోసా ఇచ్చారు. హీరో నాగార్జున పల్లా అథ్లెటిక్స్‌లో నేషనల్ గోల్డ్ మెడలిస్ట్. యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకుల్ని కచ్చితంగా అలరిస్తాడు' అని తెలిపారు. 'నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఇదే టీంతో మరో ప్రాజెక్టు చేయడానికి సిద్ధమవ్వడం చాలా సంతోషంగా ఉంది' అని హీరో నాగార్జున పల్లా చెప్పారు. నిర్మాత సౌమ్య చాందిని పల్లా మాట్లాడుతూ, 'ఇదొక రియలిస్టిక్ విలేజ్ డ్రామా. భావోద్వేగాలతో, జీవిత సత్యాలతో మిళితమైంది. సినిమా బాగా వచ్చింది' అని అన్నారు.

# 'మాయాబజార్', 'పాతాళ భైరవి' కెమెరానే 'కాంతా' కోసం వాడాం: దగ్గుబాటి రానా



దుల్కర్ సల్మాన్, సముద్రఖని, దగ్గుబాటి రానా, భాగ్యశ్రీ భోర్సే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం కాంతా. ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. నటుడు రానా దగ్గుబాటి. కాంతా సినిమా రెట్రో స్టైల్లో వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా సాంకేతిక అంశాలపై మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిన పాత క్లాసిక్ సినిమాలకు ఉపయోగించిన కెమెరానే 'కాంతా' చిత్రీకరణకు వాడినట్లు రానా తెలిపారు. 'కాంతా' కోసం ఉపయోగించిన కెమెరాకు గొప్ప చరిత్ర ఉంది. అది కేవలం పాత కెమెరా కాదు, తెలుగు సినిమా గర్వించదగిన క్లాసిక్స్ అయిన 'మాయాబజార్', 'పాతాళ భైరవి' వంటి గొప్ప చిత్రాల చిత్రీకరణకు ఉపయోగించిన మిచెల్ కెమెరా. ఈ కెమెరానే కాంతా కోసం వాడాం అంటూ రానా చెప్పుకోచ్చాడు. అంతేగాకుండా ఈ సినిమాలో వాడిన ప్రతి కారు కూడా దుల్కర్ చాలా దగ్గరుండి సెలెక్ట్ చేశాడు. కొత్త కారు తీసుకువస్తే.. ఆ ఇయర్‌లో ఆ మోడల్ విడుదల కాలేదంటూ వాదించేవాడంటూ రానా తెలిపాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com